సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఖమ్మం జిల్లాలో..
సత్తుపల్లి ఆర్సీ, వేంసూర్, తల్లాడ, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి & మధిర రూరల్, ఏన్కూర్
ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో, సెల్ : 91820 39525

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 28, సెప్టెంబర్ 2024 8 పేజీలు





- వ్యవసాయ శాఖ మంత్రిగారూ... పంటలు కాపాడరు....
- ఎండిపోతున్న పంటలను నీరు ఇచ్చి ఆదుకోండి....
- ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేపట్టి రైతులను ఆదుకోండి....

వివరాలు 2లో..

# రైతు గోస వినేది ఎవరు...?

**కల్లూరు సెప్టెంబర్ 27 (సూర్య న్యూస్):** రైతుల సంక్షేమము దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రైతుల పక్షాన పని చేస్తుందని విశ్వాసం కల్పించుటకై 1998 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం లో భారీ మధ్య తరహా నీటిపారుదల శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరావు ప్రత్యేకమైన దృష్టి పెట్టి గిరిజన శాఖ నిధుల నుండి ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలము నుండి ఖాన్ ఖాన్ పేట రైతులకు సుమారు 250 ఎకరాలకు, వంద మంది రైతులు పంటలు సేద్యం చేసేందుకు నీటిని అందించారు. అప్పటినుండి ఎత్తిపోతల పథకం ద్వారా పంటలు పండించుకుంటూ వారి జీవనాన్ని కొనసాగిస్తున్నారు.



# లోప పోషణ నివారణకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ జితీష్ .వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** లోప పోషణ నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితీష్. వి పాటిల్ సూచించారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకాహార కార్యక్రమం పై జిల్లా వైద్య ఆరోగ్య , మహిళా, శిశు సంక్షేమ శాఖకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లోప పోషణ నివారణకి వైద్య శాఖ సమన్వయంతో క్షేత్రస్థాయిలో మెరుగైన సేవలు అందించి పోషణ లోపం లేకుండా చూడాలన్నారు. అందుకుగాను ప్రతినెల మొదటి వారంలో అంగనవాడి కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణీలను, పిల్లల ఎత్తు, బరువులు తూచి వారి ఆరోగ్య స్థితిగతిపై వైద్య శాఖ సమన్వయంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు.

2వ పేజీలో...





## రూ.4.70కోట్ల అభివృద్ధి పనులకు
# శంకుస్థాపన



- మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా
- ప్రజల మౌలిక వసతుల కల్పనే లక్ష్యం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

2లో

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం మున్సిపాలిటీలో ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటి పరిస్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 6 నుంచి 12వార్డుల్లో రూ.4.70కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైన్లు, పార్కుల నిర్మాణపనులకు ఎమ్మెల్యే కూనంనేని శుక్రవారం శంకుస్థాపన చేసి ఇప్పటికే పూర్తయిన పనులకు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.



# లారీని ఢీ కొట్టిన ప్రైవేట్ ట్రావెలర్ బస్సు

## 13 మంది ప్రయాణికులకు గాయాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. పెనుబల్లి మండలం సీతారామపురం గ్రామం వద్ద ఉల్లిపాయ లోడుతో వెళుతున్న లారీని హైదరాబాదు నుండి ఏలూరు కి వెళుతున్న కె వి ఆర్ ప్రైవేటు ట్రావెలర్ బస్సు లారీని వెనక నుండి ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది.

2లో




## మధిర ఎస్‌బిఐ బ్యాంకులో
# దోపిడీకి దొంగల యత్నం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:** ఖమ్మం జిల్లా మధిర మధిర పట్టణంలోని వైయస్సార్ సెంటర్ నందు గల ఏస్ బి ఐ బ్యాంక్ సిరిపురం బ్రాంచ్ నందు గురువారం రాత్రి దొంగలు దోపిడీకి విఫల యత్నం చేశారు.దానికోసం బ్యాంక్ వెనకవైపున తూర్పు దిక్కున జనరేటరీ ఉన్న వైపు నుండి ఇనప చువ్వల వంచి దుండగులు లోనికి ప్రవేశించారు.అనంతరం బ్యాంకు లోపల ఉన్న లాకర్ వద్దకు వెళ్లి లాకర్ ను ఇనుప రాడ్ సాయంతో విప్పే ప్రయత్నం చేశారు.అది ఓపెన్ కాకపోవడంతో విఫలమై దొంగలు బ్యాంకు లోని పైల్లను చిందరవందర చేసి పారిపోయారు.

2లో

- రంగంలోకి దిగిన ఏసీపి రహమాన్
- క్లూస్ టీం తో వివరాల సేకరణ
- బ్యాంకులో ఏమి నష్టం జరగలేదన్న బ్యాంకు మేనేజర్

# రైతు గోస వినేది ఎవరు..?

మొదటి పేజీ తరువాయి



గత ఆరు నెలల పైబడి ఎత్తిపోతల పథకమునకు ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ను దొంగలు చోరీకి పాల్పడి ట్రాన్స్ఫారం ధ్వంసం చేసి వైర్లను ఎత్తుకెళ్లారు. దీంతో ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా మారింది. దీంతో రైతులు ఆందోళన చెందారు.వరుణుడు కరుణించటంతో వర్షాభావ పరిస్థితులను ఆధారం చేసుకొని సుమారు ఆయకట్ట రైతులు 250 ఎకరాలు వరి నాట్లు వేసి పైరుని బతికించుకుంటూ వచ్చారు.కానీ ఇటు వర్షాలు రాక, కాలువ నీళ్లు అందక పైర్లు ఎండిపోయే దశలో ఉండటంతో రైతులు బోరున విలపిస్తున్నారు. చోరీకి గురైన ట్రాన్స్ఫర్ విషయంలో ఎన్ఎస్పి అధికారులు ఇప్పటివరకు దాన్ని పట్టించుకోన్న పరిస్థితులు లేవని రైతులు ఆవేదన చెందారు.పంటలు ఎండిపోతున్న... అధికారులు పట్టించుకోరా అని రైతులు ప్రశ్నిస్తున్నారు.ఎన్ ఎస్ పి అధికారుల పర్యవేక్షణలో ఉన్న ఎత్తిపోతల పథకం విషయంలో అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సబబు అని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.రైతులు దీనస్థితిలో వర్షపు నీరు కోసం ఆకాశము వైపు చూస్తూ బోరున విలపిస్తున్నారు.లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి కళ్ళముందే పంటలు ఎండిపోతుంటే కడుపు తరుక్కుపోతుందని, వడ్డీలకు తీసుకువచ్చి పెట్టుబడులు పెట్టామని, ఇప్పుడు పంటలు ఎండిపోతే మా పరిస్థితి ఏమిటని ఆందోళన చెందుతున్నారు.పంటలు పండక పోతే తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని, మా కుటుంబ జీవనం ఎలా కొనసాగుతుందని వారు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేపట్టి రైతుల పంటలు కాపాడాలని వారు కోరుతున్నారు.ఆరు నెలలు గడిచిన ట్రాన్స్ఫార్మర్ విషయంలో ఎటువంటి చర్యలు చేపట్టకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు ఉంటాయా...?

**ఈ ఈ వివరణ :** ఎన్ఎస్పి ఈ ఈ లక్ష్మీనారాయణను వివరణ కోరగా దానికి సంబంధించి ఆయకట్టు రైతులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి, ఎఫ్ఐఆర్ తీసుకొని వస్తే ఎస్టిమేషన్ వేసి ఉన్నత అధికారులు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# లోప పోషణ నివారణకు చర్యలు తీసుకోవాలి



మొదటి పేజీ తరువాయి

క్షేత్రస్థాయిలో ఉన్న అంగన్వాడి టీచర్లు ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితులపై కుటుంబ సభ్యులకు తెలియజేసి సాధారణ స్థితికి వచ్చే వరకు పర్యవేక్షణ చేయాలని, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో పెరటి తోటలు ఏర్పాటు చేసి స్థానికంగా లభించే పౌష్టికాహారాలపై గ్రామస్థాయిలో అవగాహన పెంచి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలన్నారు. విలేజ్ హెల్త్ శానిటేషన్ గర్భిణీలకు ఎనీమియా వ్యాధి బారిన పడకుండా గర్భవతిగా ఉన్న సమయంలోనే పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ , జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత, డి ఐ ఓ బాలాజీ, జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లు ,సిడిపిఓలు, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, ఐటి కోఆర్డినేటర్, పాల్గొన్నారు.

# రూ.4.70కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన పదినెలల కాలంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రోడ్లు, పారిశుద్ధ్య సమస్య పరిస్కారానికి డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణపనులు శరవేంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణ ప్రజల ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. త్వరలో మంజూరు కానున్న ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు అందించి గృహ వసతి కల్పిస్తామని తెలిపారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా, పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని అందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో లోపాలు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.తమ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులపై దృష్టిసారించి నాణ్యతతో పనులు జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే కాకుండా ప్రజలపై కూడా ఉంటుందన్నారు. మరో రూ 4.30కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరుగుతాయని కూనంనేని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, కమిషనర్ శేషాంజన్ స్వామి, ఇరిగేషన్ డీఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, మునిగడప పద్మ, బోయిన విజయ్ కుమార్, నరసింహ, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, ఫేహీమ్, సుధాకర్, రంగారావు, రామారావు, దుర్గ, గోపికృష్ణ, ఖయుమ్, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ ఆహారాల వల్ల ప్రజల ఆరోగ్యం పాడవుతుంది

### జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ బాసిత్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కల్తీ, బ్లాక్ మార్కెటింగ్, ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేసి, సమాజం లో అశాంతి అలజడులను సృష్టించే మద్యం అశ్లీల సినిమాల వ్యాపారం చేయడం మహా పాపం"అని , ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని జమాతే ఇస్లామీ హింద్, రుద్రం పూర్, రామవరం అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు.శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా రామవరం మున్సిపాలిటీలోని సుభాష్ చంద్రబోస్ నగర్ లోని "మస్జిద్ ఏ అలి " లో షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ వ్యాపారం ధర్మ సమ్మతమైన ఉపాధి మార్గం అని, నిజాయితి పరులైన వ్యాపారులు, రేపు ప్రళయ దినాన తనతో పాటు స్వర్గంలో ఉంటారని, కొలతల్లో తూనికలలో దండి కొట్టరాదని హెచ్చరించాడని ప్రవక్త ముహమ్మద్ తెలిపారు. కానీ శాశ్వతం కాని ఈ జీవితంలో ధన సంపాదనే ధ్యేయంగా నేడు పసిపిల్లల ఆహారం మొదలు ప్రతిది కల్తీ చేస్తున్నారని, తద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు ఇది సరికాదని అన్నారు. తన మాటల ద్వారా కానీ చేతల ద్వారా తోటి వారిని బాధ పెట్టరాదని, సాటి వారి కష్టాలను దూరం చేస్తే దైవం మీ కష్టాలు దూరం చేస్తాడని ప్రవక్త ముహమ్మద్ తెలిపిన. బోధనలు ఆచరించిడమే ఆయన మీద గౌరవం ప్రేమకు చిహ్నాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యం తో ఆటలాడి, వారి ఆరోగ్యాన్ని పాడు చేసి, సమాజం లో అశాంతి అలజడులు సృష్టించే వారు ఎంతటి వారైనా కఠినం గా శిక్షించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో మస్జిద్ అధ్యక్షుడు బాబా, సెక్రటరీ మస్తాన్, సభ్యులు ఇర్ఫాన్, మౌలానా రహ్మతుల్లాహ్, జావీద్ , జన్నత్ హూసైన్, అఫనాన్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర ఎస్బిఐ బ్యాంకులో దోపిడీకి దొంగల యత్నం





మొదటి పేజీ తరువాయి

శుక్రవారం ఉదయం బ్యాంకులో పనిచేస్తున్న మెసెంజర్ ఉపేంద్ర ప్రతిరోజు లాగా బ్యాంకు దర్వాజా తాళాలు తీసే సమయంలో బ్యాంకు తలుపులు తెరిచి ఉన్నట్లు గమనించి మేనేజర్ ఉమేష్ కుమార్ గౌడ్కు ఫోన్ చేయగా బ్యాంకు సిబ్బంది పరిశీలించగా చిందరవందరగా పడి ఉన్న ఫైళ్లను లాకర్న పరిశీలించి చూడగా దొంగలు బ్యాంకు దోపిడీకి యత్నించినట్లు గమనించి వెంటనే బ్యాంకు మేనేజర్ ఉమేష్ కుమార్ గౌడ్ స్థానిక టౌన్ ఎస్సై సంధ్యకు సమాచారం అందించగా హుటాహుటీన ఎస్సై సంధ్య పోలీస్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం ఎస్సై పరిశీలించి ఏసీపి రహమాన్ కు సమాచారం అందించగా బ్యాంకు చుట్టూ పరిసరాలను తనిఖీ చేసైన్స్ అనంతరం క్లూస్ టీం ఫింగర్ ప్రింట్ సిబ్బంది తెప్పించి బ్యాంకులోని లాకర్ ను అక్కడ దొంగలు వదిలి వెళ్ళిన ఇనుప రాడ్ ను, బ్యాంకు పని చేస్తున్న వర్కర్ల వేలిముద్రలను సేకరించారు.అనంతరం ఎస్సై సంధ్య సీసీ కెమెరా ఫుటేజ్ లను స్వాధీనంచేసుకున్నారు.బ్యాంకు లో ఏమీ నష్టం జరగలేదని నయా పైసా పోలేదని ఖాతాదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని బ్యాంకు మేనేజర్ ఉమేష్ కుమార్ యాదవ్ తెలిపారు.సిసి పుటేజీల ను పరిశీలించి బ్యాంకు దోపిడీ కి యత్నించిన దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై సంధ్య తెలిపారు.

# ప్రశస్త యాప్ వినియోగంపై ఉపాధ్యాయులకు శిక్షణ





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** పశస్త యాప్ వినియోగం పై ఉపాధ్యాయులకు పూర్తిస్థాయి శిక్షణ అవగాహన కల్పించడం జరుగుతుందని ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు సంబంధించిన యాప్ పై శిక్షణను ఆయన ప్రారంభించారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో అందరు పనిచేయాలన్నారు. నూతన బాధ్యతలుస్వీకరించిన ఎంఈఓ ను ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందజేసి శాలవాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు దివ్యాంగులైన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆంగోతు వెంకటేశ్వరరావు, చల్లా భాస్కరరావు, ఆర్పిఎస్ కుమారి కళ్యాణి, నరేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# లారీని ఢీ కొట్టిన ప్రైవేట్ ట్రావెలర్ బస్సు



బస్సులోని 13 మంది ప్రయాణికులు ఉన్నారు. 10మందికి గాయాలవగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. బస్సులో ప్రయాణిస్తున్న ఓ చిన్నారి సురక్షితంగా ఉంది. పూర్ణచంద్ర అనే ప్రయాణికుడు పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్కు తరలించారు. వివిం బంజర్ పోలీసులు ప్రమాద స్థలికి చేరుకుని క్షతగాత్రులను స్థానికుల సహాయంతో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రైవేట్ ట్రావెలర్ బస్సు డ్రైవర్ నిద్రమత్తులో ఉండడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్రం కోసం అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** కొండా లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని, మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని గ్రంథ పాలకులు నవీన్, మణి మృదుల అన్నారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని కొనియాడారు. బహుభాషా కోవిదుడైన బాపూజీ జీవితాంతం బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సిబ్బంది శ్రీదేవి, శ్రీకాంత్, గ్రంథాలయ పాఠకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీలను సందర్శించిన జిల్లా,డివిజనల్ అధికారులు





**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని 3 ఇంక్లైన్, రుద్రంపూర్ గ్రామపంచాయతీలను జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, కొత్తగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటరమణ శుక్రవారం సందర్శించారు. ఈ క్రమంలో డివైడర్ ప్లాంటేషన్, ఇంతకు ముందు చేపట్టిన మునగ ప్లాంటేషన్ ను పరిశీలించారు. అనంతరం రుద్రంపూర్ గ్రామపంచాయతీని సందర్శించి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కే సత్యనారాయణ, గ్రామపంచాయతీ కార్యదర్శులు నరేంద్ర ప్రసాద్, విజయలక్ష్మి, ఈజిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డులో అమ్మవారి నవరాత్రుల మండప శంకుస్థాపన




**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్ )–** మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెం శివాలయం వెనుక లైన్లో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా సిపిఐ నాయకులు మాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం కర్రనుపాతి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాచర్ల మాట్లాడుతూ అమ్మ దయ కరుణ అన్నివేళలా వార్డు ప్రజలపై ఉండాలని అలాగే ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పవన్, కన్ని రవి, బాలరాజు, కుమార్, సౌరబ్, సాత్విక్, హేమంత్, సిద్దు, బబ్బు, హేమంత్, విజయ్, విష్ణు, లోహిత్, చింటూ, అశు సాయి, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రశస్త యాప్‌పై టీచర్స్‌కు శిక్షణ




**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థులను స్క్రీనింగ్ ద్వారా గుర్తించి వారికి అనుకూలమైన రీతిలో విద్యా బోధన చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ప్రశస్త యాప్‌లి నిర్వహణపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలం జెడ్పిహెచ్ఎస్ హేమచంద్రపురం హైస్కూల్లో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి ఎంఈఓ పి.కృష్ణయ్య, విద్యాశాఖ మండల నోడల్ అధికారి శ్రీనివాస్, శిక్షకులు ఈ ఆర్‌పి లు జానకి, స్వప్న, మండలం లోని టీచర్స్ పాల్గొన్నారు.

## గాంధీభవన్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** కొండా లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని, మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని,ఆస్తులను దానం చేశారని భావితరాలకు ఆయన గురించి చెప్పాల్సిన అవసరం ప్రతి ఒక్కరి భాధ్యత అని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా గాంధీభవన్ లో బాపూజీ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, సబ్బండవర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి, సాయుధ పోరాట కాలంలో పెత్తందార్లను ఎదిరించి నిలిచిన యోధులకు వారికి న్యాయవాదిగా సేవలందించి, వారి తరపున న్యాయపోరాటం చేసిన ప్రజాస్వామిక వాది అని, గాంధీజి స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిని నిలిపారని, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషిచేశారని తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఆయన వేసిన బాటలో బంగారు తెలంగాణ కోసం శ్రమించాలని, భవిష్యత్ తరాలకోసం అనునిత్యంప్రతి ఒక్కరు కష్టపడాలని, భావి తరాల కోసం బంగారు బాట వేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో సేవాదళ్ రాష్ట్ర సెక్రెటరీ కొదుమూరి దయాకర్, భద్రాచలం నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పిలకా వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు లాభాలవాటా సాధించిన ఘనత ఏఐటీయూసీదే





**ప్రభుత్వ వేతన జీవో 22 అమలుకు ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నాం**

**ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కాంట్రాక్టు కార్మికులకు ప్రాధాన్యత కల్పిస్తాం**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)–** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు లాబాలవాట చెల్లింపును సాధించిన ఘనత ఏఐటీయూసీదేనని, లాబాలవాటాను హక్కుగా సాధించుకోవడం ఛారిత్రాత్మకమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని రైటర్ బస్తీలోని సింగరేణి సివిల్ డిపార్టుమెంట్ కార్యాలయాన్ని శుక్రవారం కూనంనేని సందర్శించి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం, ఆ పార్టీ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ కాంట్రాక్టు కార్మికులను నిర్లక్ష్యం చేసిందని, కార్మికులు శ్రమదోపిడీకి గురి అవుతున్న నోరు మెదపలేదన్నారు. కార్మికులు కష్టించి సాధించిపెట్టిన సొమ్మును ఖాజేయడమే తప్ప కార్మికుల సంక్షేమాన్ని ఆ పార్టీ, యూనియన్ పట్టించుకోలేదని, ఫలితంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై వత్తిడి తెచ్చిన ఫలితంగానే లాభాలవాటా అమల్లోకి వచ్చిందని, ప్రభుత్వం విడుదల చేసిన కాంట్రాక్టు కార్మికుల వేతన జీవో 22ను సింగరేణిలో అమలు చేసేవిధంగా పాలకులపై వత్తిడి తెస్తున్నామన్నారు. వేతనాల చెల్లింపుతోనే సరిపెట్టుకోకుండా సింగరేణి యాజమాన్యం కార్మికులకు చట్టబద్ధంగా రావాల్సిన హక్కులను అమలు చేయాలని, ఖాళీ క్వార్టర్లు, సింగరేణి ఖాళీ స్థలాలను కాంట్రాక్టు కార్మికులకు కేటాయించి గృహవసతి కల్పించేందుకు యాజమాన్యం చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టు కార్మికుల కుటుంబాల సభ్యులకు సింగరేణి వైద్యశాలల్లో ఉచిత వైద్యం అందించాలని యాజమాన్యానికి కూనంనేని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సివిల్ విభాగం అధికారులు పి.రాజశేఖర్, కరుణాకర్ రెడ్డి, సిహెచ్ సాంబశివరావు, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు ఎస్ వి రమణమూర్తి, కిష్టాఫర్, ఎర్రగాని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామలక్ష్మణులకు శ్రద్ధాంజలి ఘటించిన మాలమహానాడు జేఏసి




**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** ఇటీవల అమరులైన స్వర్గీయ గుడివాడ రామలక్ష్మణులు కి మాల మహానాడు ఎస్ సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి (జేఏసి) నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం ఆయన నివాసానికి జిల్లా ఎస్ సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ( జే ఏ సి) నాయకులు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొత్తగూడెం ప్రాంతంలో మంచికి, నిజాయితికి, సోదరబావానికి రామలక్ష్మణులు గారు పేరెన్నిక గాంచారని, చివరి వరకు మచ్చలేని మారాజుగా తన జీవితాన్ని సార్థకం చేసుకున్నారని తెలిపారు. నివాళులర్పించిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ( జే ఏ సి ) జిల్లా కన్వీనర్ ఎస్ . మధుసూదన్ రావు (చిన్ని ),జిల్లా కో –కన్వీనర్ కూరపాటి రవీందర్, మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి మేతిని లక్ష్మి, ఎస్ సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి (జే ఏ సి )జిల్లా మహిళా అధ్యక్షురాలు మేరుగు అనసూర్య, కో – కన్వీనర్ నక్కా సృజన, మాల మహానాడు నాయకులు వెలగపూడి నాగయ్య, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## రాము పార్థివ దేహానికి నివాళు లర్పించిన టియూ డబ్ల్యు జె నాయకులు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్ )–** రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సీనియర్ రిపోర్టర్ మిద్దె రాము పార్థివ దేహానికి టి యూ డబ్ల్యు జె (హెచ్ 143) యూనియన్ జిల్లా కార్యదర్శి షఫీ, టెంజు అధ్యక్షులు వట్టికొండ రవి పూలమాల వేసి నివాళులర్పించారు. పాత్రికేయుడిగా వివిధ పత్రికల్లో పనిచేసిన రాము హఠత్ మరణం విచారకరమని వారి కుటుంబానికి సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో సీనియర్ రిపోర్టర్స్ మోటమర్రి రామకృష్ణ, సీమకుర్తి రామకృష్ణ, యెర్రా సర్వేష్, కెరటం శ్యామ్, తెలంగాణ సురేష్, రహీమ్, తాండ్ర రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు.

# దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ





### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

### ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)-** స్వాతంత్ర సమరయోధుడు, తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడని అన్నారు. ఆయన తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని, స్వాతంత్ర పోరాటం,నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని, తెలంగాణ కోసం ఉద్యమించి, ఉద్యమకారులతో సత్యాగ్రహ దీక్ష చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనమన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే సమాంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని తేల్చిచెప్పారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని,భవిష్యత్ తరాలకు వీరి పోరాట స్ఫూర్తి గురించి వివరించాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఐటి ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, కార్యాలయ ఏవో జయరాజు,ఆర్ఐలు సుధాకర్, లాల్ బాబు,కృష్ణారావు, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సెర్ఫ్ వీవోఏలు వేతనాలు పెంచాలి

### ఎమ్మెల్యే కునేంనేని సాంబశివరావు





**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** –తెలంగాణ రాష్టంలో సెర్ఫ్ పనిచేస్తున్న విలేజ్ ఆర్గనైజడ్ అసిస్టెంట్ (విఓఏ) లు సుమారు 18 వేల మంది గ్రామాల్లో స్వయం సహాయక గ్రూప్‌లు అభివృద్ధి కోసం 20 ఏళ్లుగా నిరంతరం కృషి చేస్తున్న కేవలం రూ 5 వేలు వేతనం ఇవ్వటం దురదృష్ట కరం అని కొత్తగూడెం ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కునేంనేని సాంబశివరావు అన్నారు.శుక్రవారం చుంచుపల్లి రజబలి భవన్‌లో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ములుగు, ఖమ్మం, భద్రాద్రి జిల్లాల స్థాయి వీవోఏ ల సదస్సు కు ముఖ్యఅతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల్లో పొదుపు సంఘాల అభివృద్ధి కి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలును ముందుకు తీసుకోని వెళ్లే వీవోఏ లు శ్రమ దోపిడీ కి గురి అవుతున్నారన్నారు. వీఓఏ లు ఎదుర్కొనే సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పదోన్నతి కల్పించి ఏపీఎం,సిసి లుగా, అకౌంట్స్ విభాగంలో నియమించాలని, కనీస వేతనం రూ 26 వేలు, పియఫ్, బీమా, హెల్త్ కార్డు, ప్రతినెల వేతనం వీఓఏ అకౌంట్ లోకి వచ్చే లా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. అనంతరం వీవోఏ లు ఎమ్మెల్యే కు వినతిపత్రంను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నర్సింహారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, ఖమ్మం జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి తోట రామ ఆంజనేయులు,వాసిరెడ్డి మురళి, వేల్పుల మల్లికార్జునన్, ఎండ్ యూసుఫ్, వేము రాంబాబు, వీఓఏ ల జిల్లా అధ్యక్షులు దాసం కనక లక్ష్మి, దుర్గ, జున్ను సత్యనారాయణ, శ్రీలత, నాగమని, సీత, నాగేశ్వరరావు, సఫియా, నిర్మల, విజయ్. పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ చిట్టిరామవరం తండాను తొలగించాలి

### ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తించాలి

### స్థానిక గిరిజన జేఏసీ నాయకులు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్ )-** కొత్తగూడెం మున్సిపాలిటీ 11వ వార్డులో శుక్రవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో స్థానిక గిరిజన జేఏసీ నాయకులు పూర్ణచందర్, రాజ్ కుమార్, శ్రీనివాస్ నాయక్ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం గిరిజన జేఏసీ నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీలో విలీనమైన చిట్టిరామవరం ఏజెన్సీ ప్రాంతాన్ని తొలగించాలని కోరారు. తొలగించి ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తించి పంచాయతీ ఎన్నికలు జరపాలన్నారు. దాదాపు 300 కుటుంబాలు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న వారికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని చెప్పారు. సుజాతనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం 3 మండలాలకు కేంద్ర బిందువుగా ఉన్న చిట్టిరామవరం తండాను రోడ్ల ద్వారా అనుసంధానం చేసి వ్యవసాయ అభివృద్ధికి ప్రోత్సహించాలని కోరారు.కాగా స్పందించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వం దృష్టికి ప్రత్యేక పంచాయతీ అంశాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. స్థానిక పెద్దలతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక గ్రామపంచాయతీ అంశంపై తనను కలవాలని సూచించారు. గ్రామ పెద్దలతో చర్చించిన తర్వాత ప్రభుత్వం దృష్టికి అంశాన్ని తీసుకెళ్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మహిళలు పాల్గొన్నారు.

# చంద్రుగొండకు ఢిల్లీ పోలీసులు

### మండల మహిళా సమైక్య మాజీ అధ్యక్షురాలికి కోర్టు నోటీసులు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** మండల మహిళా సమైక్య మాజీ అధ్యక్షురాలు తంబళ్ల సీతమ్మకు ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో అక్కడి ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం చంద్రుగొండకు చేరుకున్నారు. సీతమ్మ అందుబాటులో లేకపోవడంతో స్థానికులతో లిఖితపూర్వకంగా లేఖ తీసుకొని ఢిల్లీ పోలీసులు తిరుగు ప్రయాణమైయ్యారు. వివరాల్లోకి వెళితే 2005 - 2006 ఏడాది అప్పటి ఉమ్మడి మండలం సమైక్యకు రాష్ట్రీయ మహిళాకోష్ పథకంలో భాగంగా రూ 50 లక్షల రుణాలు ఇచ్చారు. అయితే అందులో రూ 37 లక్షల వరకు మహిళా సంఘాలు అప్పట్లో తిరిగి చెల్లించారు. రూ 13 లక్షలు రుణం మిగులు చెల్లించాల్సి ఉంది. అప్పటినుండి ఆ రుణాలు వడ్డీల రూపంలో మళ్లీ రూ 47 లక్షలకు చేరింది. ఈ చెల్లింపుల అంశంపై ఢిల్లీ కోర్టులో కేసు నమోదు అయింది దీంతో అక్కడి కోర్టు సమైక్య మాజీ అధ్యక్షురాలు అయిన సీతమ్మకు సామాన్లు జారీ చేసింది. అక్టోబర్ నెల 18 లోపు రుణం మొత్తం చెల్లించాలని ఆ నోటీసులో కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# ఫలించిన బిఎంఎస్ పోరాటాలు..

### కోల్ ఇండియా ఉద్యోగులకు ప్రమాద అమలు

### జాతీయ బ్యాంకులతో కుదిరిన ఒప్పందం..



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) :** దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గగని కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎబికెఎంఎస్, బిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలు ఫలితాలనిచ్చాయి. ఏడాది జూన్ నెలలో బిఎంఎస్ ఆధ్వర్యంలో బొగ్గగనుల్లో పనిచేస్తున్న కార్మికులకు,ఉద్యోగులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. దీంతో సింగరేణి యాజమాన్యం సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు,కార్మికులు చనిపోతే ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించేందుకు ముందుకు రావడమే కాకుండా అమలు చేస్తుంది. అలాగే కోల్ ఇండియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించేందుకు ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో కోల్‌ఇండియా యాజమాన్యం ప్రభుత్వ రంగ బ్యాంకులతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని ఏబికెఎంఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవనాయక్ సూర్య విలేకరితో మాట్లాడుతూ వివరించారు. దాని ప్రకారమే ప్రమాదంలో చనిపోయిన పర్మినేంట్ ఉద్యోగి కుటుంబానికి రూ.కోటి, కాంట్రాక్టు కార్మికుల కుటుంబానికి రూ.40లక్షలు భీమా డబ్బులు చెల్లించేందుకు అంగీకారం కుదిరింది. గత జూన్ నెలల్లో బిఎంఎస్ దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలు ఎట్టకేలకు ఫలితాలను ఇచ్చాయి.

# న్యాయవాది మృతికి ఫుల్ కోర్టు రిఫరెన్స్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యుడు అంకం మల్లేష్ ఆకస్మిక మృతికి సంతాప సూచికంగా శుక్రవారం ఫుల్ కోర్టు రిఫరెన్స్ జిల్లా కోర్టు హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్టీలు వసంత్ మాట్లాడుతూ యుక్త వయసులో గుండెపోటు రావడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. జి భానుమతి బత్తుల రామారావు, ఏ సుచరిత జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్వసంత్ మాట్లాడుతూ మల్లేష్ సౌమ్యుడు మంచి వ్యక్తి అని అతను మరణించడం బాధాకరం అని ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం లైబ్రరీ హాల్లో జరిగిన న్యాయవాదుల సమావేశంలో అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ మల్లేష్ మన మధ్య లేకపోవడం బాధాకరం అని అతని మృతి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్ స్యూటర్లు పీవిడి లక్ష్మి మీర్జాఫీరదౌసి కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎంఎస్ఆర్ రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు ఎస్ ప్రవీణ్ కుమార్, దూదిపాల రవికుమార్, ఎండి సాధిక్ పాషా, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన ఆస్పత్రి లో సౌకర్యాలను మెరుగు పరచాలి - ఏఐటిసియూసి



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి ప్రధాన ఆస్పత్రి లో రోగులకు సేవలు ఆశించిన విధంగా ఉండడం లేదని ఆస్పత్రి లో రోగులకు సౌకర్యాలను మెరుగు పరచాలని సింగరేణి ప్రధాన ఆస్పత్రి ఆడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషా ని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటిలయూసి) నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా ప్రధాన ఆస్పత్రిలో సిటి స్కాన్ మెషిన్ ఎలెక్ట్రికల్ ప్యానెల్ బోర్డు పనిచేయడం లేదని, సత్వరమే సప్లయర్ ను పిలిపించి రోగులకు అందుబాటులో తేవాలని కోరారు. అదేవిధంగా క్యాజువాలిటీ , ఓ.పి లలో వీల్ చైర్, స్ట్రెక్చర్లు అలాగే రోగుల అవసరాలకు తగ్గట్టుగా ఏసి అంబులెన్సు అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా నాణ్యమైన మందులను, బెడ్ల వద్ద కప్ బోర్డులను, రోగులకు డ్రెస్సులను, బెడ్ షీట్లను సరఫరా చేయాలని,ఆస్పత్రిలో పారిశుధ్యన్ని మెరుగు పరచాలని, ప్రధాన ఆస్పత్రిలోని కార్యాలయాలలో ఏసి లను అమర్చాలని, పేషెంట్లకు కాంటీన్ సౌకర్యం కల్పించాలని, ఓ పి లలో డాక్టర్ ల సంఖ్యను, అన్ని విభాగాల స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, ఏరియా కార్యదర్శి వి. మల్లికార్జున రావు , కార్పోరేట్ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి, యూనియన్ నాయకులు ఏం. నర్సయ్య పాల్గొన్నారు.

## పట్టు బడ్డ కార్ వేలంపాట

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి, ఆదేశానుసారం ఈనెల 28 తేదీన ఉదయం 11:00 గంటలకు పాల్వంచ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ లో కేసులో పట్టుబడ్డ టాటా బోల్ట్ కార్ వేలంపాట నిర్వహించబడునని ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం . ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ వేలంపాటలో పాల్గొనదలిచిన వారు శనివారం ఉదయం 10:00 గంటలకు ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్, పాల్వంచకి వచ్చి పేరు,వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రులను అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## - పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి సౌకర్యాల పట్ల అసహనం

## - లంక సాగర్ పిహెచ్సికి రూ. 2 లక్షల నిధులు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

ఖమ్మం జిల్లా అడిషనల్( లోకల్ బాడీస్ ) కలెక్టర్ శ్రీజ మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. పెనుబల్లి గ్రామంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని, లంక సాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని వార్డులోని ఇన్ పేషెంట్లకు అందుతున్న వైద్య సహాయాన్ని స్వయంగా అడిగి తెలుసుకుని బయటి రక్త పరీక్షల పట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ఆసుపత్రిలోని రక్త పరీక్షల సౌకర్యాలను వివరించారు. అనంతరం రక్త పరీక్ష కేంద్రాన్ని, ఆపరేషన్ థియేటర్ ని పరిశీలించారు. మందుల స్టాక్ వివరాలను అడిగి రికార్డుల ను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సౌకర్యాల పట్ల కలెక్టర్ శ్రీజ అసంతృప్తి వ్యక్తం చేశారు. లంక సాగర్ పిహెచ్సిని సందర్శించి వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ను వివరాలను తెలుసుకుని వైద్య



సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సంవత్సరం నుండి ఆసుపత్రికి ఫండ్ రావడంలేదని డాక్టర్ కిరణ్ కుమార్ తెలపడంతో త్వరలో2 లక్ష రూపాయలు మంజూరు చేస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, ఎం పి ఓ ఉపేంద్రయ్య, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# కుల నిర్మూలన సమూలంగా నిర్మూలించాలి

### -మండల కేంద్రంలో "జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించిన..

### -సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 27) మండలంలో సిపిఐ (ఎం ఎల్)మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు గుగులోతు తేజ నాయక్,కార్యదర్శి ఎన్వి రాకేష్,తిప్పారపు లక్ష్మణ్ పార్టీ మండల నాయకులు ధరావత్ సక్రు నాయక్ మాట్లాడుతూ..ఆదిమ సమాజంలో మనుషులందరూ సమానంగా జీవించారని అన్నారు.భారతదేశంపై ఆర్యుల దండయాత్ర తర్వాత పరిణామ క్రమంలో కులము ఏర్పడదని అన్నారు. మనుషుల మధ్య వివక్షత మంచి విషయం కాదని వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు.చాతుర్వర్ణ వ్యవస్థ అమానవీయ విలువలను నేర్పుతోందన్నారు.వృత్తుల ఆధారంగా కులాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు.కుల నిర్మూలన పోరాటంలో కార్మికులు,కర్షకులు, యువకుల ు,విద్యార్థులు మహిళలు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. కుల వివక్షను పాటిస్తున్నటువంటి సిద్ధాంతాలకు వ్యతిరేకంగా నిలబడాలని అన్నారు.వీటికి వ్యతిరేకంగా 1873 సెప్టెంబర్ 24 తారీఖున జ్యోతిరావు పూలే సత్యశోధకు సమాజ్ సంస్థను స్థాపించి పోరాట రూపాన్ని ఎన్నుకొన్నారన్నారు.ప్రజల మధ్య ఐక్యతను సమానత్వ భావనను పెంపొందించడంలో జ్యోతిరావు పూలే ఆదర్శనీయడని తెలిపారు.స్త్రీలకు చదువు కావాలని పూలే భార్య అయిన సావిత్రికి చదువు నేర్పి మహిళలకు విద్య అందించే విధంగా ముందుకు నడిపారు అన్నారు. పూలే స్థాపించిన సత్యశోధకు సమాజ్ ఏర్పడి 150 సంవత్సరాలు గడిచిన సమాజంలో కులం నేటికీ కొనసాగుతుందన్నారు.సమాజ మార్పు కోసం కుల నిర్మూలన కోసం, పోరాడినటువంటి ఎందరో మహానుభావులను ఆదర్శంగా తీసుకొని కార్మిక వర్గం రైతాంగం ముందుకు పోవాలని అన్నారు. అంటరానితనం, రెండు గ్లాసుల పద్ధతి,లేకుండా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వంశీ రమేష్ శ్రీకాంత్ రాజేష్ సురేష్ నవీన్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

### -ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి



**వైరా.సూర్యమేజర్ న్యూస్:**

మహిళలకు రోజు రోజుకు రక్షణ లేకుండా పోతుందని, మహిళలపై రోజు రోజుకూ లైంగిక దాడులు, హత్యలు పెరిగిపోతున్నాయని, దేశంలో మహిళలపై రోజుకు 80 అత్యాచారాలు జరుగుతున్నాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నా వాటిని నివారించి మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి అన్నారు. శుక్రవారం ఐద్వా వైరా పట్టణ మహాసభ మచ్చా మణి అద్యక్షతన స్థానిక ఠాగూర్ విద్యాలయం నందు జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాచర్ల భారతి మాట్లాడుతూ దేశంలో గతంలో ఎన్నడూ చూడని రీతిలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, అయోధ్యలోని రామాలయం ట్రస్ట్ కాంప్లెక్స్ లోనే ఒక యువతిపై సామూహిక లైంగికదాడి జరిగిందనీ, ఒరిస్సాలో ఒక బ్రిగేడియర్ కూతురిపై పోలీసు స్టేషన్ లో పోలీసు అధికారులే దారుణ లైంగిక హింసకు పాల్పడ్డారని, కలకత్తాలో డాక్టర్ ను అత్యాచారం చేసి హత్య చేశారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, రేషన్ షాపుల్లో 14 రకాల నిత్యావసర వస్తువులను ఇవ్వాలని, పింఛన్లు సకాలంలో ఇవ్వాలని, నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.150 మంది మహిళలతో ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన ఈ మహా సభలో 19 సభ్యులతో నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. వైరా పట్టణ అద్యక్ష, కార్యదర్శులుగా మాడపాటి సుజాత, తోట కృష్ణవేణి ఎన్నికయ్యారు. దుద్దుకురి వీరమ్మ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు రమణ, ఐద్వా నాయకులు గుడిమెట్ల రజిత, సీలం పకీరమ్మ, మాజీ ఎంపీపీ బొంతు సమత, బత్తుల ప్రమీల, బందెల అమృతమ్మ, చింతనిప్పు సులోచన, గుమ్మా సాయిలక్ష్మీ, కంసాని మల్లికా, యాదగిరి కళావతి, ఉప్పెర్ల రాణి, దెవళ్ళ మంగా, తాటి క్రిష్ణకుమారి, చావా కళావతి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ నాయకుల సహాయం





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

ఖమ్మం వరద బాధితులకు మన ఖమ్మం మనం అంటూ సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ పిలుపుమేరకు పెనుబల్లి మండలంలో విరాళాలు సేకరించారు. కుప్పెనకుంట్ల గ్రామం కాంగ్రెస్ పార్టీ, టిడిపి పార్టీ ఆధ్వర్యంలో 19,100 రూపాయలను ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లకుఅందజేశారు. అదేవిధంగా వరద బాధితులకు అండగా బయ్యనగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆరు క్వింటాళ్ల బియ్యాన్ని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లకు అందజేశారు. మన ఖమ్మం మనం అంటూ ఎమ్మెల్యే పిలుపుతో స్పందించి ఖమ్మం వరద బాధితులకు అండగా నిలిచిన ఇరు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుప్పెనకుంట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ , బయన్న గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మండల పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక..




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్27) మండల పిఆర్ టియు యూనియన్లో ఎంతో కాలంగా పనిచేస్తున్న ప్రధానో ఉపాధ్యాయులు బాలిని వెంకటరెడ్డి. అధ్యక్షడుగా, ప్రధాన కార్యదర్సులుగా ఏకగ్రీవంగా ఎన్నికయిన బాలిని వెంకటరెడ్డి,వాంకుడొత్ మంగీలాల్.సింగరేణి పిఆర్ టియు మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కారేపల్లి ఉన్నతపాఠశాల ఆవరణలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి,ఆర్ రంగారావు,రాష్ట్ర బాద్యులు గుత్తా ,శ్రీనివాసరావు సమక్షంలో ఎన్నికల అధికారిగా జిల్లా అసోసి యేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మ రెడ్డి వ్యవహరించగా సభ్యులందరు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బాలిని. వెంకటరెడ్డి,.,ప్రధాన కార్యదర్శిగా వి.మంగీలాల్,అసోసియేట్ అధ్యక్షు లుగా ఎ.శంకర్ఉపాధ్యక్షులుగా ఎల్ సాంబశివరావు మహిళా ఉపద్య క్షురాలిగా,ఆర్.అపర్ణ,,మహిళా కార్యదర్శిగా, బి.కమల,క ార్యదర్సులుగా,ఎండి జాకీర్ బాబా,సత్యనారాయణ,పి.చంద్రశేఖర్బి. రాందేవ్ ఆర్.చెన్నయ్య తదితరులు ఎన్నికయినారు.

# కుట్టు మిషన్వితరణ




**వైరా.సూర్యమేజర్ న్యూస్:**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 5వ వార్డు కౌన్సిలర్ లయన్ మాదినేని సునీత సహకారంతో మునగంటి రమ అనే నిరుపేద మహిళకు లయన్స్ క్లబ్ అధ్య క్షులు చింతల పూడి వెంకటేశ్వరావు చేతుల మీదగా వైరా సాయిబాబా మం దిరంలో శుక్రవారం కుట్టు మిషన్ అందించారు. కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్ నుండి అనేక మందికి కుట్టు శిక్షణ తీసికొన్న మహిళలకు జీవనోపాధి కోసం కుట్టు మిషన్ లు అందించా మని తెలిపారు. సంవత్సర కాలంలోక్లబ్ నుండి దాదాపు 180 కి పైగా కుట్టు మిషన్ లు మహిళలకు లు అందిచా మని తెలిపారు. మహిళలుకు కుటుంబ పోషణ కోసం క్లబ్ ద్వారా అందించిన మిషన్లను ఉపయోగించుకుంటున్నారని సునీత తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ దాస్ చెరుకూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

### -అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఖమ్మం, (సూర్య బ్యూరో):






ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. కళాకారులు, చిన్నారు లచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరిం చాయి. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో లకారం ట్యాంక్ బండ్ వద్ద శుక్రవారం రాత్రి సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారులు, వివిధ కళాకారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. సంప్రదాయ సంగీతంపై జాన్వీ, జోషిక, ప్రణ్య అనే చిన్నారులు చేసిన స్వాగత ప్రదర్శన, భవ్య, అంజని శ్రీ, పూర్ణిమ పార్థిక చిన్నారులు చేసిన సాంప్రదాయ నృత్యం, జానపద గీతాలపై హమీద్, స్వీటీ, లోహిత శ్రీ , శ్రీహిత రాజ్ ప్రదర్శనలు ఆహూతులను అలరి ంచాయి. పర్యాటక వేడుకల సందర్భంగా సత్తుపల్లి ప్రాంతానికి చెందిన కళాకారుడు వెంకటేశ్వర్లు మాట్లాడే బొమ్మగా చేసిన హాస్య ప్రదర్శన వీక్షకులను విపరీతంగా అలరించి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సినీ గీతాలు పాడిన శేఖర్ బాబు, పావని ప్రదర్శన, చిన్నారులు ప్రదర్శించిన జానపద, శాస్త్రీయ నృత్యాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి బి. సుమన్ చక్రవర్తి, జిల్లా అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి ల్యాప్ ట్యాప్ అందించిన.. ఐటిడిఎ పీవో

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్27 )గిరి జన పేద విద్యార్థికి భద్రాచలం ఐటిడీఏ పీవో రాహుల్ శుక్రవారం ల్యాప్ ట్యాప్‌ను అందజేశారు. కారేపల్లి మం డలం పోలంపల్లితండాకు చెందిన భూక్యా సునీల్ కుమార్ భోపాల్ లో ఐఐఐటీ నభ్యసిస్తున్నాడు. అతని అవసరాలకు కావల్సిన సాంకేతిక పరికరాలకోసం పేదరికంతో ఇబ్బందులు పడుతుండటంతో పీఎస్ఆర్ యూత్ అధ్యక్షులు జర్పుల ధోనీనాయక్ ఐటీడీఏ పీవో రాహుల్ దృష్టికి తీసుకవెళ్లటంతో స్పందించిన పీవో పేద విద్యార్థి సునిల్‌కుమార్‌కు ల్యాప్ ట్యాప్ మంజూరు చేసి అందజేశారు. ఈసందర్భంగా పీవోకు ధోనీ కృతజ్ఞతలు తెలిపారు.

# దాతృత్వం చాటుకున్న తాళ్లూరి

### -మున్నేరు వరద బాధితులకు రూ,10,000 వేలు వితరణ

కల్లూరు సూర్య మేజర్ న్యూస్



సెప్టెంబర్ 27 : మండల పరిధి పోచవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లూరి రమేష్ ఖమ్మం లో గల ము న్నేరు వరద భాధితుల సహాయార్ధం గా గురువారం కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి కి రూ,10, 000వేల రూపాయలు చెక్కును రమేష్ అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అనంతరం తాళ్లూరి రమేష్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజాదేవి ఏనుగు సత్యంబాబు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణిలో కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పించిన మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది..

### -తెలంగాణ ఉద్యమానికి తన ఆస్తులను దానం చేసిన మహా వ్యక్తి.. ఎంపీవో రవి ప్రసాద్

సింగరేణి సూర్య మేజర్ న్యూస్





సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్27)మండల పర్షత్ కార్యాలయంలో చింతకాని మండలం నుండి కొత్తగా వచ్చి శుక్రవారం జార్జి తీసుకున్న ఎంపివో రవి ప్రసాద్. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఆయన మహనీయుడని,మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని,ఆస్తులను దానం చేశారని భావితరాలకు ఆయన గురించి చెప్పాల్సిన అవసరం ప్రతి ఒక్కరి భాధ్యత.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బాపూజీ ఫోటోకు పూలమాలలు వేసి మండలం ఎంపీవో చార్జి తీసుకున్న వెంటనే ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద,సబ్బండ వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి,సాయుధ పోరాట కాలంలో పెత్తందార్లను ఎదిరించి నిలిచిన యోధులకు వారికి న్యాయవాదిగా సేవలం దించి,వారి తరపున న్యాయపోరాటం చేసిన ప్రజాస్వామిక వాది అని,గాంధీజీ స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని,తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిని నిలిపారని,అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషిచేశారని తెలియజేశారు.ప్రతి ఒక్కరు ఆయన వేసిన బాటలో బంగారు తెలంగాణ కోసం శ్రమించాలని,భవిష్యత్ తరాలకోసం అనునిత్యంప్రతి ఒక్కరు కష్టపడాలని,భావి తరాల కోసం బంగారు బాట వేయాలని ఆయన ఆకాంక్షించారు.మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి

వైరాసూర్యమేజర్ న్యూస్:



వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయాన్ని స్వర్గీయ సురవరం ప్రతాపరెడ్డి పేరుగా మార్చుటాన్ని నిరసిస్తూ ఆర్యవైశ్య సంఘం ఆ ధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ శ్రీనివాసరావు కి కి వినతిపత్రం అందించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి వనమా,విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తిలు మాట్లాడుతూ భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి అశు వులు బాసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడి న మహనీయుడు పొట్టి శ్రీరాములు అని అటువంటి మహనీయులు తొలగించడం బాధాకరమని పేరు మార్పును పున పరిశీలన చేయాలని అన్నారు పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికి రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాదని దేశం గర్వించదగ్గ నాయకుల్లో ఒకరిని స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొని మహాత్మా గాంధీ ప్రశంసలు అందుకున్నారని తెలిపారు అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావి భారత పౌరులకు తెలియ చెప్పి తెలుగు విశ్వవిద్యాలయానకి పొట్టి శ్రీరాములు పేరును యధావిధిగా ఉంచటకు ప్రభుత్వం పునరాలోచి ంచాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలోఆర్యవైశ్య మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, నూకల శ్రీనివాసరావు, గజ్జల కృష్ణమూర్తి,కెవి సుబ్బారావు,మిట్టపల్లి సత్యంబాబు,నూకల ప్రసాదరావు, వజినేపల్లి చక్రవర్తి,కొల్లా రాంబాబు , మిట్టపల్లి రాఘవరావు , మిట్టపల్లి నాగి, మిట్టపల్లి రమణ, ఎంర్రపుడి శంకర్, కొమిరిశెట్టి శ్రీధర్, కొప్పురావు శబరినాథ్, మిట్టపల్లి నాగేశ్వరరావు, వజినేపల్లి రమణ, దాసపాటి రవి, రాయల నారాయణరావు,తాటికొండ రాము, కొత్తూరి రమణ, పెను గొండ రామారావు, దొడ్డా సుధాకర్ గ్రంధి లక్ష్మీనరసయ్య , మిట్టపల్లి శ్రీనివాసరావు, మిట్టపల్లి నరసింహారావు రాయల ప్రసాద్ రంగా రమేష్,కొనతం రాజారావు సముద్రాల మురళి, తెల్లాకుల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ తిరుపతి వస్తానంటే బిజెపి అడ్డుకోలేదు

### -పొంగులేటి పై ఈడి దాడులకు తమకు సంబంధం లేదు

### -చట్టం తన పని తాను చేసుకుపోతుంది, -హైడ్రాను స్వాగతిస్తున్నాం

### -విలేకరుల సమావేశంలో బిజెపి ఎంపీ రఘునందన్ రావు

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)



మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరుపతి వస్తానంటే బిజెపి అడ్డుకోలేదని మెదక్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు పేర్కొన్నారు శుక్రవారం శ్రీశ్రీ హెూటల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఎన్నికల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం కోసం అడ్డమైన హామీలు ఇచ్చారని వాటి అమలుకు నోచుకోలేదని విమర్శించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం పాలసీలను తిరిగి కాంగ్రెస్ అమలు చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్రాగుబోతులను పెంచి రాష్ట్ర ఖజానాను పెంచుకోవాలని చూస్తుందని విమర్శించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఈ.డి. దాడులకు తమకు సంబంధం లేదని చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. ఈడి దాడులు కొత్తవి కావని తప్పు చేస్తే చట్టం ముందు అందరు సమానులేనని అన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరుపతి గుడి ప్రవేశ డిక్లరేషన్కు బిజెపికి సంబంధం లేదన్నారు. సనాతన ధర్మం పాలవుతున్న హిందూ సమాజం అడుగుతుంది కాబట్టి డిక్లరేషన్ ఇవ్వాలని అన్నారు. దళితులను ఈ పంచాయతీలోకి లాగొద్దని అన్నారు. హైడ్రాను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఒకవేళ బిజెపి పార్టీ హైడ్రా పై స్టాండ్ మార్చితే పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. ఒక ఉపాధ్యాయుడుగా వకీల్ గా చెరువులను కుంటలను దోచుకుంటానంటే ఒప్పుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ నున్న రవికుమార్, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాల నుంచి విలువలను యువత నేర్చుకోవాలి











**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
మహనీయుల జీవితాల నుంచి వారు పాటించిన విలువలను యువత నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి, చిత్ర పటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సమాజంలో ఆశించిన మార్పు కోసం, ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయులలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని తెలిపారు. వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చి కూడా గొప్ప ఆలోచనతో కొండా లక్ష్మణ్ బాపూజీ పని చేశారని అన్నారు. సమాజంలో ఆశించిన మార్పు తీసుకుని రావాలంటే గట్టి ఆలోచన, మంచి మనసు కావాలని అన్నారు. ప్రతి సంవత్సరం మహనీయుల జయంతి వేడుకల నిర్వహణ ద్వారా యువకులు వారి జీవితం నుంచి చాలా నేర్చుకోవాలని అన్నారు. మనం ఆశించిన మార్పు కోసం ఎన్ని కష్టాలు వచ్చినా దృఢంగా ఉండి సాధించాలని చేసి చూపించిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తన జీవితంలో క్విట్ ఇండియా పోరాటం, హైదరాబాద్ పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడారని, ఇది ఆయన జీవితం నుంచి మనం నేర్చుకోవాల్సిన గొప్ప విషయమని కలెక్టర్ పేర్కొన్నారు. 40 సంవత్సరాల పాటు ఎన్ని కష్టాలు వచ్చినా పోరాటాన్ని కొండా లక్ష్మణ్ బాపూజీ విడిచి పెట్టలేదని, ఆయన జీవితం నుంచి నేటి యువత ఓపికను నేర్చుకోవాలని అన్నారు. జీవితంలో విజయం మనకు ఒక రోజు, రెండు రోజుల్లో రాదని, ఓపికతో కష్టపడి సాధించిన ఫలితాలే శాశ్వతంగా నిలిచిపోతాయని కలెక్టర్ తెలిపారు. మహనీయులు అందించిన విలువలు ప్రతి రోజు స్మరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి వంటి వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజి చిన్నతనంలోనే తల్లిని కోల్పోయారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారని, తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి జీవితాంతం చిత్తశుద్ధితో పోరాటం సాగించారని, ఆ లక్షణాన్ని మనమంతా నేర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం తన ఇంటిని, ఆస్తులను ధారాదత్తం చేశారని, ఆ మహనీయుని స్మరించుకోవడం మనందరి అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస బాబు, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు అమరగాని వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి శ్రీనివాస్, ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పెండెం జనార్దన్, బండారు శ్రీను, బీసీ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామూర్తి, ఉద్యోగ విభాగం అధ్యక్షులు రచ్చ శ్రీను, రిటైర్డ్ ఉద్యోగ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, పిల్లల మర్రి కొండలరావు, జిల్లా కోశాధికారి గుడ్ల వీరభద్రం, జిల్లా ఉపాధ్యక్షులు గుడ్ల శ్రీను, యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులు టి. సంపత్ కుమార్, చందా వీరభద్రం, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఇందుమూరి సంధ్యారాణి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# వరద బాధితుల పునరావాసానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -వరద బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్లు త్వరితగతిన అందించేందుకు కార్యాచరణ**
**-స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు ద్వారా ఆర్థిక తోడ్పాటు**
**-వరద సహాయక చర్యలపై డియోసెసన్ సోషల్ సర్వీస్ సొసైటీ (డి.ఎస్.ఎస్.ఎస్.కే) ఫాదర్ లతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
వరద బాధితుల పునరావాసానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి వరద సహాయక పునరావాస చర్యలపై డియోసెసన్ సోషల్ సర్వీస్ సొసైటీ, ఖమ్మం (డి.ఎస్.ఎస్.ఎస్.కే) ఫాదర్ లతో సమావేశం నిర్వహించారు. ఖమ్మంలో వచ్చిన వరదల నేపథ్యంలో డి.ఎస్.ఎస్.ఎస్.కే సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వరద సహాయక చర్యల వివరాలను కలెక్టర్ కు వివరించారు. వరదల నేపథ్యంలో ఇంకా చేయాల్సిన పనులు, సహాయం ఏమైనా ఉంటే తెలియజేయాలని డి.ఎస్.ఎస్.ఎస్.కే. సొసైటీ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాల పునరుద్ధరణకు జిల్లా అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా, వేగవంతంగా పూర్తి చేశాయని అన్నారు. గంటల వ్యవధిలో కుంభవృష్టి వర్షం వల్ల మున్నేరు నదికి గతంలో ఎన్నడూ లేనంతగా భారీగా వరదలు వచ్చాయని, తక్కువ నష్టాలతో అధిగమించామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టే దిశగా పునరావాస చర్యలు చర్యలు తీసుకుంటామని, దీనికి డి.ఎస్.ఎస్.ఎస్.కే. సొసైటీ సహకారం అవసరమని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో దాదాపు 10 వేలకు పైగా కుటుంబాలకు వరదల వల్ల నష్టం జరిగిందని, ముందస్తుగా బాధితులకు అవసరమైన విద్యా , రెవెన్యూ మొదలగు సర్టిఫికెట్లు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. వరద బాధితులకు ఉపాధి కల్పనకు వివిధ ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత కల్పిస్తూ స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు, చిన్న, చిన్న వ్యాపారాల నిర్వహణ వంటి అంశాలలో వరద బాధితులకు అవసరమైన శిక్షణ కల్పించేందుకు డి.ఎస్.ఎస్.ఎస్.కే. సొసైటీ సహకరించాలని, భవిష్యత్తులో వచ్చే వరదల వల్ల నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం డియోసెసన్ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ ఫాదర్ సురేష్, ఖమ్మం మేత్రాసన గురువులు ఫాదర్ అమల్, ఫాదర్ సెల్విన్, ఫాదర్ తప్పేట శౌరీ, ఫాదర్ సుధాకర్, ఫాదర్ బత్తుల జయరాజు, ఫాదర్ ఐసక్, ఫాదర్ గోరంట్ల చార్లెస్, మదర్ థెరిస్సా సిస్టర్స్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర పట్ల విద్యార్థినులకు అవగాహన ఉండాలి

**- జెడ్పి సిఇఓ దీక్ష రైనా, -విజ్ఞాన యాత్రలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం. జెడ్పి సిఇఓ**



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
విద్యార్థులకు చరిత్ర పట్ల అవగాహన ఉండాలని, ఇందుకై విజ్ఞాన, విహార యాత్రలు చేపట్టాలని జెడ్పి సిఇఓ దీక్ష రైనా అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని నేలకొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు విజ్ఞాన యాత్రలో భాగంగా నేలకొండపల్లి బౌద్ధ స్థూప సందర్శన చేశారు. జిల్లా పర్యాటక అధికారి బి. సుమన్ చక్రవర్తి బౌద్ధ స్థూపం చరిత్ర, దాని విశేషాలు సమగ్రంగా విద్యార్థినులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి సిఇఓ చరిత్ర పట్ల అవగాహనతోనే అభివృద్ధి సాకారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# గోవింద్రాలలో గిరిజన వికలాంగ యువకుడి హత్య



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
గిరిజన వికలాంగ యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన మండలంలోని గోవింద్రాల గ్రామంలో చోటుచేసు కుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గోవింద్రాల గ్రామానికి చెందిన వికలాంగ గిరిజన యువకుడు ఆలోత్ బావ్ సింగ్ (జగన్) 3 5 సంవత్సరాలు తల్లిదండ్రులు చనిపోవడంతో అక్క బావ దగ్గర ఉంటూ చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గురువారం రాత్రి అదే గ్రామానికి చెందిన నలుగురు యువకులు బావ్ సింగ్ ను గోవింద్రాల బంజర గ్రామ సమీపంలో ఉన్న హైస్కూల్ పరిసర ప్రాంతానికి తీసుకెళ్లి అందరు కలిసి మద్యం తాగి బావ్ సింగ్ ను గొడ్డలితో దారుణంగా హత్య చేసి అక్కడే పడేసి వెళ్లినట్లు తెలిసింది. హత్యకు గల కారణాలు తెలుసుకునేందుకు గ్రామంలో విచారణ జరుపుతున్నారు. ఇప్పటికే హత్యతో సంబంధం ఉన్న కొందరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. దీనిపై సింగరేణి రూరల్ సీఐ తిరుపతి రెడ్డిని వివరణ కోరగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# ప్రపంచ పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధి చెందుతున్న కనక గిరి గుట్టలు

- కనకగిరి గుట్టలకు రోజురోజుకు పెరుగుతున్న పర్యటకుల సంఖ్య
- కలెక్టర్ సూచనలతో కనకగిరి గుట్టలను సందర్శించిన యువత
- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం
- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ






**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రపంచ పర్యాటక కేంద్రంగా కనక గిరి గుట్టలను తీర్చిదిద్దేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి ఓ ఎస్ ఓ పరంధామ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు వందమంది యువతి యువకులతో కనక గిరి గుట్టలను సందర్శించారు. కనిగిరి గుట్టను సందర్శించడానికి వస్తున్న యువతకు అశ్వారావుపేట శాసనసభ్యులు ఆదినారాయణ స్వాగతం పలికారు. ముందుగా ఆదివాసీలు ఎదురుతో తయారు చేస్తున్న బ్యాంబో క్లస్టర్ కంపెనీలోకి యువతను తీసుకెళ్లి చూపించారు. క్లస్టర్ కు సంబంధించిన వివరాలను వారందరికీ అర్థమయ్యే విధంగా వివరించారు. అనంతరం కాలిబాటన కనకగిరి గుట్టలపైకి ఎక్కారు. యువతి యువకులకు అడవిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ వారు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే వారందరికీ కలెక్టర్ ఆదేశాల మేరకు భోజనం, మంచి నీటి, వసతిని కూడా అధికారులు కల్పించారు. మొత్తం 100 మంది యువతకు 10 గ్రూపులుగా విడదీసి ప్రతి గ్రూపుకు స్థానికంగా ఉన్న గిరిజనులను గైడ్స్ గా ఏర్పాటు చేసి వారిని అడవిలోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అలాగే ఇటీవల ఢిల్లీలో జరిగిన పర్యాటక సదస్సులో రెండు రోజులు పాల్గొని ఇక్కడ పరిస్థితులను వారి దృష్టికి కూడా తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగానే రెండు వారాల క్రితం జిల్లా కలెక్టర్ కనకగిరి గుట్టలను సందర్శించి ఒక చక్కటి ప్రదేశంగా అభివర్ణించారు. వారి ఆదేశాల మేరకే నేడు వందమంది యువతి యువకులు ఇక్కడకు వచ్చి ఈ ప్రదేశాన్ని చూసేందుకు ఆసక్తి చూపారన్నారు. ఇలాంటి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ద్వారా స్థానికంగా ఉన్న గిరిజనులతో పాటు గ్రామస్తులు, మండల ప్రజలు కూడా ఉపాధి అవకాశాలు మెండుగా ఏర్పడతాయన్నారు. ప్రకృతిని ఆస్వాదించడానికి లక్షలు కోట్లు ఖర్చుపెట్టి ఫారెన్ లాంటి దేశాలకు వెళ్తున్నారని. కానీ మన ప్రాంతంలోనే ఇలాంటి చక్కటి వాతావరణం, వాటర్ ఫాల్స్, చుట్టూ అడవి, ఉందని దీనిని ప్రతి ఒక్కరు సందర్శించాలని కోరారు. ఇలాంటి ప్రవేశాన్ని ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేవరకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. డి ఓ ఎస్ ఓ పరంధామ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఇలాంటి చక్కటి ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే సూచనలు మేరకు 100 మంది యువతీ యువకులతో సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి ప్రదేశాలను యువతకు చూపించడం ద్వారా వారికి ప్రకృతిపై ప్రేమ, విజ్ఞానం పెంపొందించడంతో పాటు, పర్యాటకపరంగా మంచి అనుభూతిని పొందుతారని. అన్నారు. ఇంతటి చక్కటి ప్రదేశాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం తో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆసక్తి కనబరుస్తుందని అన్నారు.



### ఈ విహారయాత్ర తమను ఎంతో ఆనందాన్ని కలిగించింది





విహారయాత్రకు వచ్చిన విద్యార్థులు సైతం అటవీ ప్రాంతంలో ఉన్న రాతి కోటను, కొండలను, శివాలయాన్ని, జలపాతాన్ని, సందర్శించి హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రదేశాన్ని చూడటం తామెంతో అదృష్టం చేసుకున్నామన్నారు. ఈ ప్రదేశాన్ని మా కుటుంబ సభ్యులతో అలాగే మా బంధువులతో కలిసి వివాహారయాత్ర పెట్టుకుంటామని చెప్పారు. ఇక్కడున్న ఆదివాసీలు సైతం తమకు ఈ ప్రదేశాన్ని చక్కగా చూపించారని తెలియని విషయాలను కూడా వారే దగ్గరుండి వివరించారని ఈ సందర్భంగా వారికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, ఎంపీడీవో బయ్యారపు అశోక్, సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, మండల మైనార్టీ నియోజకవర్గ కార్యదర్శి సర్దార్, బ్యాంబో క్లస్టర్ చైర్మన్ వీసం నాగభూషణం వైస్ చైర్మన్ మల్లం కృష్ణయ్య, కస్టర్ సభ్యులు బొర్రా సురేష్, మైనార్టీ నాయకులు ఫజల్ బక్స్, సంకా శంకర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

**వేస్ట్ తో ఆర్ట్ పోటీలు నిర్వహించాలి.**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** చుట్టుపక్కల మనకు కనిపించే అనేక రకములైనవ్యర్థ పదార్థాలతో ఉపయోగపడే ఒక కళాత్మకమైన వస్తువును తయారుచేసి జిల్లాస్థాయిలో ప్రదర్శన చేసే విధంగా వేస్ట్ తో ఆర్ట్ పోటీలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ పోటీలకు వేస్ట్ తో ఆర్ట్ అని అంతం పై కళాత్మకమైన వస్తువులను ప్రధాన ఉపాధ్యాయుల సమక్షంలో తయారు చేసుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధ్రువీకరించిన అనంతరం అక్టోబర్ 01 న ఐడిఓసి కార్యాలయం లో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని తెలిపారు.ఈ పోటీలలో భాగంగా 6 నుండి 10వ తరగతులు చదువుతున్న విభాగంలో గెలుపొందిన వారికి, ఇంటర్మీడియట్ విభాగంలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు, సర్టిఫికెట్లను అందజేస్తారని కలెక్టర్ తెలిపారు. వేస్ట్ తో ఆర్ట్ అనే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన విద్యార్థుల వివరాలను ఈనెల 28 ఉదయం 11 గంటలలోపు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్వారా అందజేయాలని తెలిపారు.

# అక్టోబర్ 3 నుండి ఓపెన్ పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు

**అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్**





**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)-** అక్టోబర్ 3 నుండి 9 వరకు జరగనున్న ఓపెన్ పదవ తరగతి, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో ఓపెన్ ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ మూడు నుండి 9 వరకు థియరీ పరీక్షలు, 16 నుండి 23 వరకు ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పదవ తరగతిలో 596 మంది విద్యార్థులు, ఇంటర్ పరీక్షలకు 631 మంది, విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఓపెన్ పదవ తరగతి, ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఆయా మండలాలలోని ఓపెన్ ఇంటర్ ఓపెన్ 10వ తరగతి పరీక్షా కేంద్రాలను ఆయా మండలాల తహసీల్దార్లు విధిగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫ్లైయింగ్ స్క్వాడ్, సెట్టింగ్స్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాలలో తాగునీటి వసతి, టెంట్లు ఏర్పాటు చేయాలని,అధికారులను ఆదేశించారు. పరీక్షలు ప్రతి ఒకరోజు ఉదయం 9:00 నుంచి 12:00 వరకు మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు జరగనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా ఉద్యమ కారులని, స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, అయనను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1969వ సంవత్సరంలో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తనకంటూ ఏమి లేకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తన ఆస్తులు దానం చేసిన త్యాగశీలి అని చెప్పారు. ఆయన తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సేవలను గుర్తించి అనేక కార్యక్రమాలను అధికారికంగా జరపడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి బి ఇందిరా, ఎల్‌డిఎం రామ్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ అధికారి వేల్పుల విజేత, కలెక్టరేట్ ఏవో రమాదేవి, బి.సి. సంఘ నాయకులు కొదుమూరి సత్యనారయణ, మోతుకురి ధర్మారావు, చిప్పా శ్రీనివాస రావు, గుమలాపురం సత్యనారయణ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# 53వ డివిజన్లో బిజెపి సభ్యత్వాలకు భారీ స్పందన



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

నగరంలోని 53వ డివిజన్ లో బిజెపి సభ్యత్వాలు బీజేపీ ఖమ్మం జిల్లా అధి కార ప్రతినిధి వెంకట నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ 53వ డివిజన్ లో ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ సభ్యత్వాలు చేర్పిస్తున్నామని, వికసిత భారత్ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని, అభివృద్ధి చెందిన భారత నిర్మాణమే మోదీ లక్ష్యమని, ప్రతి ఒక్కరు కూడా కులమతాలకు అతీతంగా బిజెపి సభ్యత్వాలు పొందుతున్నారని, ఈ సభ్యత్వాల మహా యజ్ఞంలో ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు తమ వంతు బాధ్యత తీసుకొని సభ్యత్వ నమోదులో ఖమ్మం జిల్లాను ముందుంచాలని అన్నారు. 53 డివిజన్లో వెంకటనారాయణ యాదవ్, సేవా దృక్పథంతో ముందుకెళ్తున్నాడని, డివిజన్ లో అందరితో కలిసి పోతున్నారని, గత కార్పొరేషన్ ఎలక్షన్ లో కార్పొరేటర్ గా పోటీ చేసిన వీరు అతి స్వల్పంతో ఓటమి చెందారని, తదుపరి కార్పొరేషన్ ఎలక్షన్ లో 53 డివిజన్ నుండి గెలిపించుకుంటామని డివిజన్ ప్రజలు అంటున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, శ్రీజర్ల వెంకటేశ్వర్లు , రాంబ ాబు సమ్మయ్య, చోటు, కృష్ణ మల్లికార్జున్ పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేయాలి-వైరాసబ

సూర్య మేజర్ న్యూస్

ముదిగొండ గ్రామంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ కళాశాల, అశ్వా రావుపేట విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య విశ్లే షణాత్మక సదస్సు శుక్రవారం నిర్వహించారు. పండించే విధానంలో మెలుకువలు, నేలల రకాలు, ఏ నేలలలో ఏ పంటలు పండించాలి, పండించేటప్పుడు ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా అధిగమించాలో కళాశాల విద్యార్థులు విశ్లేషణాత్మకంగా రైతులకు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో శ్రీధర్, కె వి కె వైరా శాస్త్రవేత్తలు డాక్టర్ జెస్సి సునీత ,డాక్టర్ ఫణి శ్రీ ,జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వి .శ్రీ పవన్ కుమార్ ,వి,భూమరాజ్ ,బి .అఖిల్ ,వై .మణికంఠ, డి .పవన్ కుమార్ మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు అర్బన్ మండల అధ్యక్షుడిగా కుడిపూడి శ్రీనివాసరావు ఎన్నిక

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



పి ఆర్ టి యు ఖమ్మం అర్బన్ మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఖమ్మం జిల్లా కార్యాల యంలో జరిగింది .ఈ సమా వేశంలో ఖమ్మం అర్బన్ పిఆర్టియు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా గుడిపూడి శ్రీనివాసంావు, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు రవికిరణ్, అసోసియేట్ అధ్యక్షులుగా ఏ దర్గయ్య, ఉపాధ్యక్షులుగా వసంతరావు, మహిళా ఉపాధ్యక్షురాలుగా కే సునీత, మహిళా కార్యదర్శిగా కే వెంకట కుమారి, కార్యదర్శులుగా ఎస్. సత్యనారాయణ, రంగారావు గౌరవాధ్యక్షులుగా ఎం రాములు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు గుడిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్య లను పరిష్కరించాలని అదేవిధంగా కనీసం రెండు డి ఏ లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నూతనంగా ఏర్పడిన కమిటీని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎనమద్ది వెంకటేశ్వర్లు వైవి ఆర్ రంగారావు అభినందించారు.

# మా టైము వస్తుంది....జాగ్రత్త

### -అధైర్య పడకండి అండగా ఉంటా మాజీ ఎమ్మెల్యే......కందాల ఉపేందర్ రెడ్డి

### -ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం... కాపాడుకుంటాం

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



ఇప్పుడు అధికారంలో ఉన్నారని విర్రవిగుతున్నారు అధికారం ఎవరికి శాశ్వతం కాదని గుర్తించుకోండి త్వరలో మాకు టైం వస్తుంది అని మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు ఇటీవల కాలంలో అక్రమంగా జైలో పెట్టి బెయిల్ పై విడుదలైన తిరుమలయపాలెం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాష బోయిన వీరన్నను వారి స్వగ్రామం జల్లేపల్లి లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పరమార్శించి కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పారు. అధికార పార్టీ నాయకులు పోలీసులపై ఒత్తిడి చేసి కేసులు పెట్టి వేధిస్తున్నారని ఇలాంటి సంస్కృతి మంచిది కాదని పోలీసులు తమ విధులు న్యాయబద్దంగా నిర్వహించాలని అలాగే పార్టీ కార్యకర్తలు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని తాను అండగా ఉంటానని ఏ అవసరం వచ్చినా అర్ధరాత్రి అయినా ఫోన్ చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని అధికార పార్టీ నాయకులు గుర్తించాలని ప్రతిపక్ష పార్టీ నాయకులను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరించొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల అధ్యక్షుడు వీరయ్య, చావా వేణు, ఆర్మీ రవి, కొప్పుల ఉపేందర్ రెడ్డి రంగాపురం బాలకృష్ణ గౌడ్ బోడ మంచా నాయక్ తో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2008 డీఎస్సీ అభ్యర్ధులను రెగ్యులర్ పోస్టుల్లో నియమించాలి

### -అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రేగళ్ల శేషు డిమాండ్

ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:



2008 డీఎస్సీ సెలెక్టెడ్ అభ్యర్థులను కాంట్రాక్ట్ పద్ధతిలో కాకుండా రెగ్యులర్ పోస్ట్ లో నియమించాలని డీఎస్సీ 2008 మెరిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేగల్ల శేషు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం ఏనుకూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2008 డీఎస్సీ సెలెక్టెడ్ అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1200 మంది ఉన్నారన్నారు. 15 సంవత్సరాల న్యాయపోరాటం తర్వాత ముఖ్యవ ంమంత్రి క్యాబినెట్ సబ్ కమిటీ నియమించి మా సమస్యల పరిష్కారం దిశగా వెళ్లడం సంతోషకరమన్నారు. 2008 డీఎస్సీలో సెలెక్ట్ అయి 15 సంవత్సరాల తరువాత మాకుపోస్టింగ్ ఇచ్చే క్రమంలో మేము ఇప్పటికే ఆర్థికంగా, సర్వీస్ పరంగా సమాజంలో నిరుద్యోగులుగా ఎన్నో విధాలుగా నష్టపోయి ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు క్యాబినెట్ సబ్ కమిటీ. హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి జరిగిన నష్టాన్ని పరిగణలోకి తీసుకొని రెగ్యులర్ పోస్టులో నియామకం చేయాలని కోరారు. కాంట్రాక్టు పద్ధతిలో బేసిక్ పే మరియు డిఏ చెల్లిస్తామని చెప్పటం మాకు సంపూర్ణ న్యాయం జరిగినట్టు కాదన్నారు . మా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ అనంతరం ప్రభుత్వం ఇప్పటివరకు జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని ఎస్జిటి ఉపాధ్యాయులకు వర్తించే బేసిక్ పే తో కూడిన అన్ని రకాల అలవెన్సులు ఇతర సెలవుల సదుపాయాలను కల్పించి రెగ్యులర్ ఉపాధ్యాయులుగా నియామక పత్రాలు అందించాలన్నారు. ఇప్పటివరకు జరిగిన అన్యాయాన్ని , నష్టాన్ని గుర్తించి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-



మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల్లో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు, ఆచార్య కొండా లక్ష్మణ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యా లయాల్లో సిబ్బంది, పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మూడు తరాల ఉద్యమ నాయకుడు స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాలకు స్ఫూర్తి ప్రదాత, తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు అని కొనియాడారు.

# బాపూజీ జీవితం మొత్తం తెలంగాణ కే అంకితం

### – వీర నారీమణుల ఆశయ సాధన సమితి అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితాన్ని అంకితం చేశారని, 1969వ సంవత్సరంలో తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన బాపూజీ తెలంగాణ ప్రజలకు నిత్య స్మరణీయులని వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి కొనియా డారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో బాపూజీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి , నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు 1942వ దశకం లోనే బాపూజీ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న సమరయోధులని , ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి నాంది పలికిన నాన్ ముల్కీ ఉద్యమం 1952లో జరుగగా అందులోనూ పాలు పంచుకున్న కొండ లక్ష్మణ్ బాపూజీ అనంతర కాలంలో 1969 లో ప్రారంభమైన తొలి తెలంగాణ ఉద్యమం సందర్భంగా తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసి , ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల హృదయ ాలలో చెరగని ముద్ర వేసి , బాపూజీ గా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి , నాయకులు భవాని , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు గోపి నాయక్ , రవి ,రామ్మూర్తి నాయక్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పొందేందుకు

### -కుటుంబ నిర్ధారణ చేయించుకోవాలి

### -వ్యవసాయ విస్తీరణాధికారి అవినాష్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పొందేందుకు వెంటనే కటుంబ నిర్ధారణ ను ప్రతీ ఒక్కరూ చేయించుకోవాలని మండ్రాజుపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తీరణాధికారి అవినాష్ సూచించారు. మండలం లోని కోనాయిగూడెం లో కుటుంబ నిర్ధారణ కార్యక్రమం ను శుక్రవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వివిధ సాంకేతిక కారణాల వలన నిలిచిన రైతుల కుటుంబం గ్రూపు నిర్ధారణ గ్రూఫింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతీ రైతు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రేషన్ కార్డు లేని రైతులు రుణమాఫీ కోసం వెంటనే కుటుంబ నిర్ధారణ చేయించాలని సూచించారు.గ్రామంలో దాదాపు 30 మంది గ్రూపింగ్ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం కు రైతులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గువ్వలగూడెం ఏఈవో సాయినిఖిల,రైతు సమన్య సమితి కన్వీనర్ మేకల వెంకటేశ్వరు,రైతు పతినిదులు అనం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హామీలను మరిస్తే అధోగతే

### -గత ప్రభుత్వ పాలకుల తప్పిదాలు పునరావృత్తకావద్దు..సీపీఐ(ఎం)నేత పీ.సోమయ్య



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్27) తెలంగాణల కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిస్తే అధోగతి పాలుకాక తప్పదని సీపీఐ(ఎం)రాష్ట్ర నాయకులు పీ.సోమయ్య హెచ్చరించారు.కారేపల్లి మండలం మాణిక్యా రం-1,2, ఎర్రబోడు గ్రామశాఖల సమావేశం శుక్రవారం రేపాకుల లాలయ్య నగర్‌లో జరిగింది. ఈసభలో పీ.సోమయ్య మాట్లాడుతూ అధికారంలోకి రావటానికి బూర్జువా పార్టీలు హామీ గుమ్మరించటంలో వాటిని అమలులో షరతులు పెట్టటం, అసంపూర్తిగా అమలు చేయటం సర్వసాధారణంగా మారిందని విమర్శించారు.రైతు రుణమాఫీ,రైతు భరోసా కోసం రైతులు ఎదురుచూస్తున్నారన్నారు.ె ఎట్టుబడుల కాలం కావటంతో రైతులు ఒత్తిడికి గురవతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల చేసిన దప్పిదాలను పునరావృత్తం అయితే కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు. చౌకదుకాణాలను బలోపేతం చేయటం ద్వారా పేదలకు నిత్యావసర వస్తువులను అందించాలన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల బాధలను వదిలేసి మందిరాలు,మతం అందిపుచ్చుకుందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా మైనార్టీలు, బడుగు బలహీన వర్గాలపై దాడులు నిత్యకృత్యమయ్యాయన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు భూక్యా వీరభద్రం మాట్లాడుతూరాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారంటీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలులో ఆరంభశూరత్వం కనపిస్తుందని విమర్శించారు. గిరిజన, గిరిజనేతర పోడు సమస్యకు పరిష్కారం రాలేదని,సీతారామ ప్రాజెక్టు నీరు కారేపల్లి మండలానికి అందేలా వైరా ఎమ్మెల్యే ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. మాణిక్యారం మొట్లగూడెం బీటీ రోడ్డు వెంటనే చేపట్టాలని,పదోతరగతి పరీక్షాకేంద్రాన్ని మాణి క్యారంలో ఏర్పాటు చేయాలని,పేదలందరికి పక్కా గృహాలు ఇవ్వాలని,ే ఓషన్ కార్డులు ఇవ్వాలని, అర్హులకు పెన్షన్ ఇవ్వాలని మహాసభలో తీర్మానాలు చేశారు.అంతకు ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించి పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు రేపాకుల వీరభద్రం ఎగరవేశారు. కార్యదర్శులుగా కరపటి సీతారాములు, పోతర్ల నాగేశ్వరరావులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ,మండల కార్యదర్శి కే.నరేంద్ర నాయకులు వజ్జా రామారావు, దాసరి మల్లయ్య,కొండబోయిన ఉమావతి,కొత్తూరి రామారావు,ధారావత్ వస్రాం,పాయం వరలక్ష్మి,ేంపాకుల వీరమ్మ, కల్తీ రామచంద్రు,వడ్డూరి వీరబాబు, పండగ కొండయ్య,కుర్సం శ్రీను, దమ్మాలపాటి ప్రభాకర్,కాటేపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు

# "రక్తహీనత లేని భారత్" లక్ష్యం:-నిర్మలా జ్యోతి

### -కుర్నవల్లిలో ఘనంగా పోషణ మాసోత్సవాలు

**వైరా. తల్లాడ. సూర్య మేజర్ న్యూస్:-**





రక్తహీనత లేని భారత్ లక్ష్యం గా ప్రతి ఒక్కరూ ప్రతినబూనీ ముందుకు సాగాలని ఐ.సి.డి.ఎస్ సి.డి.పి.ఓ నిర్మలా జ్యోతి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ముద్దునూరు సర్కిల్లో గల కుర్నవల్లి-3 అంగన్వాడి సెంటర్ నందు పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి.డి.పి.ఓ నిర్మలా జ్యోతి పాల్గొని మాట్లాడుతూ సమతుల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రతి ఒక్కరూ గ్రహించినప్పుడే ఆరోగ్య భారత్ కల సాకారం అవుతుందని ఆమె తెలిపారు.గర్భిణీలు,బాలింతలు,చిన్నారులలో పౌష్టికాహార లోపం అధిగమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పోషణ పక్షం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, సంపూర్ణ ఆరోగ్యనికి సూక్ష్మ పోషకాలే కీలకమని ఆమె సూచించారు. కడుపులో బిడ్డ ఆరోగ్యకరంగా ఎదగడానికి,తల్లికి శారీరిక,మానసిక ఉల్లాసం ఎంతో అవసరమని ఆమె సూచించారు.గర్భవతికి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని గర్భవతులకు తెలియజేశారు.ప్రతి నెలలో గర్భవతి 4 ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.అంగన్వాడి కేంద్రాలలో పాలు గుడ్డుతో పాటు భోజనాన్ని సెంటర్ నందే తినాలని ఆమె గర్భవతులకు సూచించారు. గర్భవతులకు ఆకుకూరలు,కూరగాయలు, మునగ,తోటకూర,పాలకూర ఎక్కువగా తిన్నచో రక్తహీనతను నివారించవచ్చు అని అన్నారు.టీ.టీ ఇంజక్షన్ లు గర్భవతులు తప్పకుండా తీసుకోవాలన్నారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం వేడుక, అన్న ప్రసన, అక్షరాభ్యాసం లాంటి కార్యక్రమాలను పండుగలా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ.సి.డి.పి.ఓ, సూపర్వైజర్ రత్నకుమారి, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, అంగన్వాడి టీచర్లతో పాటు అన్నపురెడ్డి జయమ్మ,శీలం పకీరమ్మ ,ఆశ వర్కర్లు గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

# ప్రతీ పల్లె పచ్చదనంతో కళకళలాడాలి

### -పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది,-జిల్లా పరిషత్ సీఈవో దీక్షా రైనా

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రతీ పల్లె పచ్చదనంతో కళకళాలాడాలని జిల్లా పరిషత్ సీఈవో దీక్షా రైనా సూచించారు.మండల కేంద్రం లోని బౌద్ధక్షేత్రం వద్ద స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ను చేపట్టారు. చీపురు పట్టి,పరిసరాలను పరిశుభ్రంగా ఊడ్చారు. సిబ్బంది తో పాటు చెత్త ను తొలిగించారు.ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు.స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బౌద్ధక్షేత్రం వద్ద విహార యాత్రలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ...పచ్చదనం తో ప్రతీ గ్రామం ను తీర్చిదిద్దాలని ఆమె సూచించారు.వ్యక్తిగత పరిసరాలను కూడ ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటటమే కాకుండా వాటిని సంరక్షించాలని సూచించారు. స్వచ్ఛత సేవా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్నాయని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితి పై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వీధిలో పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం కొరకు ఎక్కడ కూడా మురుగునీరు లేకుండా చేయాలని అన్నారు. దోమ పుట్టకుండా...కుట్టకుండా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి,ఎంపీడీవో.ఎం. ఎర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, మండల విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావు, ఈజీఎస్ ఏపీవో ఆర్ సునీత, ఐకెపి ఎపిఓ అశోక్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## మూడు జిల్లాల వివోఏల ఉపాధ్యక్షులుగా వేము నాగమణి ఎంపిక

**– నాగమణి ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 27 :**
మండల పరిధి పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన వేము నాగమణి ఖమ్మం కొత్తగూడెం ములుగు జిల్లాలకు వి ఓ ఏ లకు జిల్లా ఉపాధ్యక్షులుగా వేము నాగమణి కొత్తగూడెంలో మూడు జిల్లాల స్థాయి వివో ఏల సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక జరిగింది ఈ సందర్భంగా కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆమెను అభినందించారు. వివో ఏల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అదే విధంగా పనిచేస్తున్న వారి సమస్యలు పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేసేందుకు పనిచేస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## సీతారామ ప్రాజెక్టుతో జిల్లా సస్యశ్యామలం

**-పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి**
**-యాతాలకుంట టన్నెల్ పనులు శరవేగంగా చేపట్టాలి**
**-భూసేకరణలో అలసత్వం వహించదు, -మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్**
**-సాంకేతిక అనుమతులు సమన్వయంతో పూర్తి చేయాలి**
**-పాలనాపరమైన అనుమతులలో నిర్లక్ష్యం చేయొద్దు,-నిర్ణిత గడువులోపు నిర్మాణాలన్నీ పూర్తి చేయాలి**



**సూర్య మేజర్ న్యూస్**
సీతారామ ప్రాజెక్ట్ టన్నెల్ , కాలువల పనులను త్వరితగతిన పూర్తి చేసి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసు కురావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచ`నలు మేరకు జల సౌదలో సీతారామ ప్రాజెక్టు పనులపై , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో కలిసి మంత్రి తుమ్మల నీటిపారుదల శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ యాతాలకుంట టన్నెల్ పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆగస్ట్ 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ప్రాజెక్ట్ పంప్ హౌజ్ లను ప్రారంభించామని మిగిలిన కాలువలను, టన్నెల్ పనులను యుద్ధ పాతిపదికను పూర్తి చేయాలని సూచించారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరితను పూర్తి చేయాలని ఎక్కడ కూడా అలసత్వం వహించొద్దని సూచించారు. అందుకు పాలనా పరమైన అనుమతులలో జాప్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. టెండర్ల ప్రక్రియను శరవేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సాంకేతిక పరమైన అంశాలలో నిర్లక్ష్యం వహించకుండా పరస్పరం సమన్వయంతో అన్ని శాఖలు పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నిర్ణిత గడువు లోపు ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. రైతాంగానికి ఇచ్చిన మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే తన సీతారామ ప్రాజెక్టు తన చిరకాల స్వప్నం అన్నారు. ప్రాజెక్టుతో జిల్లా రూపురేఖలు మారుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖా సలహాదారుడు అదిత్యా దాస్ నాథ్, ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా ,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఇ.ఎన్.సి లు అనిల్ కుమార్,నాగేందర్ రావు లతో పాటు సీతారామ ప్రాజెక్ట్ సి.ఇ శ్రీనివాస రెడ్డి,ఖమ్మం జిల్లా సి.ఇ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో గర్భిణీలకు సీమంతాలు చేస్తున్న సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి

**– చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి**
**– ఆరోగ్య పోషక ఆహార సేవలో అంగన్వాడీల సేవలు అభినందనీయం**
**– అంగరంగ వైభవంగా పోషణ మాసోత్సవ సంబరాలు**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 27 :**
సమాజ పరంగా చిన్నారులకు తల్లులకు గర్భిణీలకు ఆరోగ్య పోషకాహారం అందించడంలో అంగన్వాడి టీచర్ల పాత్ర అభినందనీయమని సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి అన్నారు శుక్రవారం కల్లూరు ప్రాజెక్టు పరిధిలో అంగరంగ వైభవంగా పోషణ మహొూత్సవ సంబరాలు ఆమె నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి ప్రసంగిస్తూ చిన్నారులకు అమ్మల్లాగా అంగన్వాడీ టీచర్లు ఎంతో ఓపికతో ఆట పాటల ద్వారా విద్యను అందిస్తున్నారని ఆమె తెలిపారు ఆరోగ్యం సంక్షేమ పోషక ఆహార కార్యక్రమాలు అందించడంలో అంగన్వాడీ టీచర్లు ఆషాల కృషితో గ్రామీణ ప్రాంతాల్లో అందరూ ఆరోగ్యవంతంగా ఉంటున్నామన్నారు పోషక ఆహార లోప నివారణకై అంగన్వాడీలకు పాలు గుడ్లు, ఆకుకూరలతో నాణ్యమైన పోషకాహారం అందించడం గర్భిణీల ఆరోగ్యవంతంగా ఉండేలా చేస్తూ పిల్లలు కూడా అదే రీతిగా ఉండేలా సేవలు





అందిస్తున్నారని ఆమె అన్నారు అంగన్వాడీల సేవల్లో తన వంతుగా అవసరమైన మేరకు సహక రిస్తానని ఎమ్మెల్యే తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి ఇచ్చే పోషణ మాసోత్సవ సంబరాల్లో భాగంగా సామూహికంగా గర్భిణీలకు సీమంతాలు చిన్నారులకు అన్న ప్రసన అక్షర భ్యాసాలు నిర్వహించారు అంతకుముందు పోషక ఆహార స్టాల్స్ ప్రదర్శనను ఎమ్మెల్యే తిలకించారు ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ అధికారిణి సిహెచ్ నిర్మల జ్యోతి ఏ సి డి పి ఓ లు రత్తమ్మ మొహరున్నిసా బేగం పోషణ అభియాన్ ప్రాజెక్ట్ జిల్లా కోఆర్డినేటర్ బాబు హరీష్ కల్లూరు ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి మండల తహసిల్దార్ పులి సాంబశివుడు ఎంపీడీవో చంద్రశేఖర్ వైద్యాధికారి నవ్య కాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రావు సూపర్వైజర్లు సుజాత భవాని వెంకటమ్మ సంధ్యా పలు గ్రామాలు అంగన్వాడీలు టీచర్లు పాల్గొన్నారు.

## వైద్యం.. ధైన్యం

**–ప్రభుత్వ దవాఖానాల్లో కానరాని వైద్యులు,**
**–ఏ డాక్టర్ ఎప్పుడు వస్తాడో ఎప్పుడు వెళ్తాడు ఎవరికీ తెలియదు**
**– పేదలకు అందని మెరుగైన వైద్యం**
**–జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రి తీరు ని మార్చాలని ప్రజలు కోరుచున్నారు**







**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సదుపా యాలు లభిస్తాయని భావించిన ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా.. పేదోడికి అది అందని ద్రాక్షలా మారింది. సౌకర్యాలు సరిగా లేకపోవడం ఒక ఎత్తు అయితే.. సమయానికి వైద్యమందించే వారు లేక రోగులు నానా అవస్థలు పడుతున్నారు. సిబ్బంది కొరత, సమీపంలో ఆస్పత్రులు లేక రోగులు అవస్థలు పడుతున్నారు. మధ్యాహ్నం రెండు తర్వాత ఒక్క డాక్టరూ మాత్రమే తిరుమలాయపాలెం పీహెచ్సీలో నర్సులతోనే వైద్యం సుస్తి చేసిందని ప్రభుత్వ ఆస్పత్రికి ఆశ్రయిస్తే డాక్టర్ల కుర్చీలు ఖాళీగా కనిపిస్తున్నాయి. వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. పేదల వైద్యం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా.. క్షేత్రస్థాయిలోని పీహెచ్సీల్లో ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఏ డాక్టర్ ఎప్పుడు వస్తాడో ఎప్పుడు పోతారు ఎవరికీ తెలియదు. అటు కనీస సౌకర్యాలులేక.. ఇటు వైద్యులు అందుబాటులోలేక అనారోగ్యానికి గురైన తిరుమలాయపాలెం మండలవాసులు ఎటుపోవాలో తెలియని పరిస్థితి నెలకొంది.




సుస్తి చేస్తే సిస్టర్లే గోలీలు ఇచ్చి పంపిస్తున్నారు తిరుమలయపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సిస్టర్లు గోలీలు ఇచ్చి పంపిస్తారు. ఆస్పత్రి సిబ్బంది పనితీరు నిర్లక్ష్యంగా ఉంటుంది. అనారోగ్యం బారినపడి పీహెచ్సీకివెళ్తేకనీ సంపట్టించుకోరు. తిరుమలాయపాలెంమండలకేంద్రంలోని హాస్పటల్ నందు పనిచేస్తున్న ప్రస్తుత డాక్టర్లను డిప్యూటేషన్ పై కాకుండా శ్వాసత ప్రతిపాదికన వారిని ఇక్కడే కొనసాగించాలి హాస్పిటల్ నందు కావలసిన వైద్య పరికరాలు మరియు. ఎక్సరే, స్కానింగ్, టెస్టులు అందుబాటులో లేని కారణంగా. మరియు ఇక్కడ చేసిన టెస్ట్. రిపోర్టులు, ఖమ్మం నుండి స్యంగా రావడం వలన, సరైన వైద్యం డాక్టర్ల ద్వారా అందకపోవడం వలన, హాస్పిటల్ కి వచ్చే రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు, కావున వీటిని ఇక్కడే. ఏర్పాటు చేయాలి. హాస్పిటల్ నందు పనిచేస్తున్న డాక్టర్స్ ఏ ఏ రోజులలో, మరియు ఏ ఏ సమయాల కు అందుబాటులో ఉంటారో వారి పేర్లతో, మరియు వారి స్పెషలైజేషన్ తో కూడిన సూచిక బోర్డును ఏర్పాటు చేయాలి.

# మమ్మల్ని రెవిన్యూ శాఖలో తీసుకోండి వీఆర్ఏలు

### - తహశీల్దార్‌కు వినతి పత్రం



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)– తమను యధావిధిగా రెవిన్యూ శాఖలో కి తీసుకోవాలని గతంలో పనిచేసిన వీఆర్ఏలు తహశీల్దార్ ను వేడుకున్నారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ బి సంధ్యారాణి నీ గతంలో రెవిన్యూ కార్యాలయంలో వీఆర్ఏ గా విధులు నిర్వహించిన విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్ మర్యాదపూర్వకంగా కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. గత ప్రభుత్వం తమను వీఆర్ఏల నుంచి తొలగించి వివిధ శాఖల్లోకి బదిలీ చేయడం జరిగిందన్నారు. ఆయా శాఖల్లో పని అవగాహన లేకపోవడంతో అక్కడ పనిచేయలేకపోతున్నామన్నారు. తమను మరల రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని కోరారు. ఈనెల 29వ తేదీన జరిగే మంత్రి టెలికాన్ఫరెన్స్ లో మా గోడు మంత్రికి వినిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పెంబుల నరేష్, జానీ మియా, కూసాలయ్య, జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సాహితి సదస్సుకు ప్రభాకరాచార్యులకు ఆహ్వానం



అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)– అశ్వారావుపేటకు చెందిన సాహితీ వేత్త, సినారె అవార్డు గ్రహీత సిద్ధాంతపు ప్రభాకరాచార్యులకు ప్రపంచ సాహితీ సదస్సుకు ఆహ్వానం అందింది. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, ఆంధ్ర కళావేదిక ఖతార్ సంయుక్త ఆధ్వర్యంలో ఖతార్ దేశంలోని దోహా నగరంలో నిర్వహిస్తున్న 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుకు సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు ఎంపిక అయ్యారు. ఈ మేరకు సదస్సు సంచాలకులు రాధిక మంగిపూడి నుండి సమాచారాన్ని ప్రభాకరాచార్యులు అందుకున్నారు. నవంబర్ 22,23 తేదీలలో దోహాలోని ఎంఐఇఎస్‌పిపి యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగే ఈ సదస్సులో "తెలుగు సాహితీవనంలో వ్యంజకాలు" అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించనున్నారు. దేశ విదేశాల నుండి సాహితీవేత్తలు హాజరయ్యే ప్రతిష్ఠాత్మకమైన ఈ సదస్సులో అశ్వారావుపేట వాసికి అవకాశం రావడం పట్ల ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు, సిఆర్‌పిలు, సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుక



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ సాధన పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకను మండల కేంద్రంలోనిబొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు.స్వాతంత్ర్య సమర యోధుడు,తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో తన జీవితాన్ని అంకితం చేసిన నిస్వార్థ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో పాఠశాల హెచ్ఎం ఎం జ్యోతి రాణి, ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్,అంగన్వాడీ టీచర్స్ గుర్రం విజయలక్ష్మీ, విజయ, ఎండీఎం వర్కర్స్ సరోజ, పార్వతి తదితరులు ఉన్నారు.

# గబ్బర్ సింగ్...ఎవరైతే నాకేంటి...?

### -ప్రతి పనికో లెక్కుంది
### -ప్రజలు,పల్లెల అభివృద్దే లక్ష్యం
### -ఆక్రమణలపై జెసిబి తంత్రం
### -సిఫార్సులకు చెల్లు చీటీ






పినపాక సూర్య (మేజర్ న్యూస్)– తెలుగు నాట గబ్బర్ సింగ్ సినిమాలో పవన్ కళ్యాణ్ నాకు తిక్కుంది... దానికి లెక్కుంది... అని చెప్పిన డైలాగ్ కు విపరీతమైన ప్రచారం వచ్చిన సంగతి తెలిసిందే. నిజంగానే ఆ శాఖలో ఆయన ఏ ఒక్కరి సిఫార్సు కు ప్రాధాన్యత ఇవ్వకుండా విధి నిర్వహణలో తన పని తాను నిక్కచ్చిగా నిర్వహిస్తూ పినపాక మండల ప్రజల ఆదరాభిమానాలు చురగొంటు న్నారు. అనేక ఏళ్లుగా పినపాక మండలంలో తిష్ట వేసిన అనేక సమస్యల ను తనదైన శైలిలో పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నారు. గిరిజన గూడెలలో తాగునీటి సమస్యలకు చరమగీతం పాడారు.ఏదూళ్ళ బయ్యారం జంక్షన్లో ప్రజలు, ప్రయాణికులు, వాహనదారుల కష్టాలను గుర్తించి భవిష్యత్తులో ఎటువంటి కష్టాలు లేకుండా చేసి ప్రజల ఆదరాభిమానాలు పొందినారు. త్వరలోనే ఈ బయ్యారం నాలుగు రోడ్ల కూడికలో టాయిలెట్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే భూపాలపట్నం గ్రామపంచాయతీ జాతీయస్థాయి అవార్డు రావడంలో ముఖ్య భూమిక పోషించారు. మండలంలో రెండవ మేజర్ గ్రామపంచాయతీ అయినటువంటి జానంపేట పంచాయతీలో రోడ్డుకు ఇరువైపులా ఆనుకొని ఉన్నటువంటి అక్రమ కట్టడాలను తొలగించి రోడ్డు విస్తీర్ణం చేశారు. ఈ విస్తీర్ణంలో భాగంగా ఎంతోమంది అనేక ఇబ్బందులు పెట్టిన ఎవరిని లెక్క చేయకుండా ప్రజా సంక్షేమదేయంగా, గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా తీర్చిదిద్దారు. రోడ్డు విస్తీర్ణం అయినందుకు గ్రామపంచాయతీలో ప్రతి బుధవారం వారాంతపు సొంత నడుస్తుంది. ఇక్కడ నలుమూలల నుంచి చిరు వ్యాపారులు వ్యాపారం చేసుకుంటున్నారు రోడ్డు విస్తీర్ణం అవటంతో వారు వ్యాపారం చేసుకోవటానికి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కదగటం లేదని చిరు వ్యాపారులు స్థానిక ఎంపీఓ వెంకటేశ్వర్లుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# టైమ్ స్కేల్, డైలీవేజ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్




అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)– వ్యవసాయ యూనివర్సిటీ, హెచ్ఆర్ఎస్ లో పనిచేస్తున్న టైం స్కేల్ డైలీ వేజ్, ఎన్ఎంఆర్ కాంటింజెంటి, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించి రెగ్యులరైజ్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సమావేశం సిఐటియు ఆధ్వర్యంలో హెచ్ఆర్ఎస్‌లో జరిగింది. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ యూనివర్సిటీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ డైలీవేజ్, ఎన్ఎంఆర్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ తదితర క్యాడర్లను రెగ్యులర్ ఉద్యోగుల మూలవేతనాన్ని కనీస వేతనంగా నిర్ణయించాలని కోరారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు తప్పనిసరిగా అమలు చేయాలని, 10 సంవత్సరాలు దాటిన కార్మికులని టైమ్ స్కేల్ వర్కర్లుగా గుర్తించాలని, రిటైర్డ్ అయిన సిబ్బందికి రూ.7.50 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని, గుర్తింపు కార్డులు హెల్త్ కార్డులు ఇవ్వడంతో పాటు బస్ పాస్ సౌకర్యం కల్పించాలని కోరారు. యూనివర్సిటీలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కారం కొరకు ఈనెల 28న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాలు ఉద్యోగులంతా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, సత్యనారాయణ, రమణ, గంగ, నిరోషా, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయములో స్వర్గీయులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం శాలెంరాజు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడని అలాగే స్వాతంత్ర ఉద్యమాలలో నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని కూడా తృణపాయంగా వదిలేసి నిబద్ధత కలిగిన రాజకీయవేత్త, రాష్ట్ర చేనేత సహకారం రంగానికి కూడా చేశారని తెలియజేశారు. 96 సంవత్సరాల వయసులో కూడా చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్ లో తెలంగాణ కోసం దీక్ష చేశారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం కొరకు వారు అహర్నిశలు కృషి చేశారని అనేక సమ్మెలలో కూడా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం జి.వి.కోటిరెడ్డి, ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా, కే.రాములు, ఐఎన్ టియుసి వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఏ.ఉపేంద్రబాబు, ఎజిఎం (ఫైనాన్స్) కే.హనా సుమలత, డిజిఎం (పర్సనల్) బి.శివకేశవరావు, డీజీఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఏం.వెంకటేశ్వరరావు, ఎన్విరాన్మెంట్ ఎస్.ఓ.ఎం టి.సత్యనారాయణ, డివై. పిఎం ఎం. శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓ ఎం.మురళి, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీలు కే.సౌజన్య, సిహెచ్.సాగర్, జిఎం కార్యాలయంలోని ఇతర ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 30న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం




ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్).
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రెండు ఐ ఎఫ్ టి యు సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయ వంతం చేయాలని కోరుతూ శుక్రవారం ఇల్లెందు మండలం కొమరారం,పోలారం హమాలీ కార్మికులతో, ఇల్లందు సి హెచ్ పి లో కోల్ ట్రాన్స్పోర్ట్ కార్మికులతో,పోలారం, పోచారం,బోయి తండా, మర్రిగూడెం, మాణిక్యారం గ్రామ పంచాయతీ కార్మికులతో ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు అనుబంధ తెలంగాణ ప్రగతిశీల హమాలీ&మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి,తెలంగాణ ప్రగతిశీల ఆటో& మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు,తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జటంగి వెంకన్న,ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కొండపల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను,మూడు నేర చట్టాల సవరణలను రద్దు చేయాలని, హమాలీ,మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని,గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం నెలకి 26వేల రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మిక సమస్యల పరిష్కారంకై సెప్టెంబర్ 30న హైదరాబాదులో ఇందిరాపార్కు వద్ద నిర్వహించే మహాధ ధర్నాకు అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి.మోహన్ రావు, హమాలి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పందిర్లపల్లి వీరన్న,జిల్లా నాయకులు ఆదెర్ల అంజయ్య, డి.నూనేశ్వర రావు,మోరె వెంకటేశ్వర్లు,పందిర్లపల్లి శ్రీను,వాంకుడోత్ హచ్చ, ఈ.నరేష్, విజయ్,బాలు,రాజు, సపావట్ వెంకన్న, భీముడు,అజ్మీర శ్రీను, సుమన్,మంజా,ఎస్. రాంబాబు పాల్గొన్నారు.

## ఈడి దాడులకు భయపడేది లేదు - టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్)– తెలంగాణలో సుపరిపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలపై కుట్ర చేస్తున్నారని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. బీజేపీలో అభద్రతాభావం పెరిగిం దనడానికి నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై జరుగుతున్న ఈడి దాడులే నిదర్శనమన్నారు. దేశంలో బీజేపీ పై వ్యతిరేకత వ్యక్తం అవుతున్న వేళ కాంగ్రెస్ నేతలను భయాందోళనకు గురి చేసేందుకే ఐటి, ఈడీ, పోలీసుల దాడులను బిజెపి నేతలు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆత్మీయ బంధువు మంత్రి పొంగులేటి పై ఎన్ని సార్లు దాడులు చేసిన ఆయన్ని, ఆయన అనుచరగణాన్ని, ఆయన వెనకున్న ప్రజాసైన్యాన్ని భయపెట్టలేరని ఆయన అన్నారు. కాళేశ్వరం సహా, అనేక అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న కేసీఆర్ అండ్ కో లపై మోడీ ఈడి ని పంపగలరా అని సవాల్ విసిరారు.

# కుల నిర్మూలనకై ఐక్యంగా పోరాడుదాం

## – భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ స్థాపన 152వ వార్షికోత్సవం సదస్సు. సాపంక్తి భోజనాలను జయప్రదం చేయాలని కోరుతూ రైటర్ బస్తి, పట్టణంలో వివిధ ఏరియాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ డివిజన్ ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి పెద్దబోయిన సతీష్ మాట్లాడుతూ ఈ నెల 29న కొత్తగూడెం పట్టణంలో కుల నిర్మూలన అవగాహన సదస్సు సాపంక్తి భోజనాలు నిర్వహిస్తున్నామని కార్మిక వర్గం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.త ఆదిమ సమాజంలో మనుషులందరూ సమానంగా జీవించారన్నారు. భారతదేశంపై ఆర్యుల దండయాత్ర తర్వాత పరిణామ క్రమంలో కులము ఏర్పడదని అన్నారు. మనుషుల మధ్య వివక్షత మంచి విషయం కాదని వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. చాతుర్వర్ణ వ్యవస్థ అమాన వీయ విలువలను నేర్పుతోందన్నారు. వృత్తుల ఆధారంగా కులాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. కుల నిర్మూలన పోరాటంలో కార్మికులు, కర్షకులు,యువకులు, విద్యార్థులు మహిళలు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. కుల వివక్షను పాటిస్తున్నటువంటి సిద్ధాంతాలకు వ్యతిరేకంగా నిలబడాలని అన్నారు. వీటికి వ్యతిరేకంగా 1873 సెప్టెంబర్ 24 తారీఖున జ్యోతిరావు పూలే సత్యశోధకు సమాజ్ సంస్థను స్థాపించి పోరాట రూపాన్ని ఎన్నుకొన్నారన్నారు. ప్రజల మధ్య ఐక్యతను సమానత్వ భావనను పెంపొందించడంలో జ్యోతిరావు పూలే ఆదర్శనీ యడని తెలిపారు. స్త్రీలకు చదువు కావాలని పూలే భార్య అయిన సావిత్రికి చదువు నేర్పి మహిళలకు విద్య అందించే విధంగా ముందుకు నడిపారన్నారు. పూలే స్థాపించిన సత్యశోధకు సమాజ్ ఏర్పడి 150 సంవత్సరాలు గడిచిన సమాజంలో కులం నేటికీ కొనసాగుతుందన్నారు. సమాజ మార్పు కోసం కుల నిర్మూలన కోసం, పోరాడినటువంటి ఎందరో మహానుభావులను ఆదర్శంగా తీసుకొని కార్మిక వర్గం రైతాంగం ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప, జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్, కార్మికులు నాగమ్మ, శంకర్, నాగలక్ష్మి, కరుణ, కృష్ణ, నరసింహ, విజయ్, పోశం, సంధ్య, శిరీష, జవహర్లాల్, పద్మ, మంగ, మరియా, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ మంచి నీటి సహాయకులకు శిక్షణ తరగతులు

## – శిక్షణా తరగతులను పరిశీలించిన మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్




చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 481 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 497 మంది గ్రామ మంచినీటి సహాయకులను గుర్తించి వారికి నాలుగు రోజులు పాటు శిక్షణ తరగతులు ఇసు న్నట్లు భద్రాద్రి కొత్తగూడెం మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్ తెలిపారు. శుక్రవారం చంద్రుగొండలోని ఎంపీడీవో కార్యాల యంలోని సమావేశ మందిరంలో ప్రారంభమైన మూడు రోజుల శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న గ్రామ పంచాయితీకి ఒకరిని పెద్ద పంచాయతీలకు ఇద్దరు, లేదా ముగ్గురిని, నియమించి వారికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీల్లో తలెత్తే చిన్నచిన్న మరమ్మత్తులను స్థానికంగానే చేసుకునేందుకు ఈ సహాయకులు ఉపయోగపడతారని ఆయన తెలిపారు. వీరికి చేతి పంపుల మరమ్మత్తులు, పంపు సెంట్లు, ప్యానెల్ బోర్డులు, రిపేరు, పైపులైన్ లీకేజీల మరమ్మత్తులు, నీటి నాణ్యత ప్రమాణాలపై, మంచినీటి బండాగారాల పరిశుభ్రతలపై గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం వీరికి పరీక్షలు నిర్వహిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కొత్తగూడెం డివిజనల్ డిఈ శివయ్య, ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఏఈలు హరికృష్ణ, సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

## – సిఎస్ఆర్ నిధులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలి




టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని, సిఎస్ఆర్ నిధులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి మాత్రమే ఉపయోగించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శు క్రవారం టేకులపల్లి మండలం బోడు కొత్తగూడెం శాఖ 3వ మహాసభ పూనెం రామయ్య అధ్యక్షతన జరిగింది. జెండా ఆవిష్కరించిన అనంతరం సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ కోయగూడెం ఓసి విస్తరణ కోసం గిరిజనుల భూములు తీసుకుందని వారికి ఉపాధి కల్పించాలని, నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి కేటాయించాల్సిన సీఎస్ఆర్ నిధులు పక్కదారి పడుతున్నాయని విమ ర్శించారు. నిర్వాసితులకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరా రు. ఘనంగా శాఖ మహాసభలు దేశ వ్యాప్తంగా సిపిఎం గ్రామ మహా సభలు జరుగుతున్న నేపథ్యంలో టేకులపల్లి మండలం లో సిపిఎం గ్రామ శాఖ మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యా యని, శుక్రవారం నాడు బోడు కొత్తగూడెం శాఖ మహాసభ జరిగిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ తెలిపారు. గ్రామ నూతన కార్యదర్శి గా పూనెం రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు కదుదుల వీరన్న, పూనెం రామయ్య, పూనెం సురేష్, ఈసం నాగేంద్రబాబు, ఈసం సీతమ్మ, కుంజ లక్ష్మి, ఎట్టి రవి,పూనెం జగన్నాథం, మనోజ్, సాగర్ పాల్గొన్నారు.

# న్యాయం గెలిచింది.. !

**– కోయగూడెం ఓసి – 2 ఫిట్ – 2,3 భూ నిర్వాసితులకు భూమికి బదులు భూమి, నష్టపరిహారం చెల్లించాలని హైకోర్టు తీర్పు**

**– ఆదివాసీల 8 ఏళ్ల న్యాయ పోరాటం గెలిచింది**

**– నిర్వాసితులకు అండగా నిలిచిన సిపిఎం**

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–**

టేకులపల్లి మండలం సింగరేణి కోయగూడెం ఓసి –2, ఫిట్ 2,3 భూ నిర్వాసితులకు భూమికి బదులు భూమి, నష్టపరిహారం 6 వారాలలో చెల్లించాలని హైకోర్టు శుక్రవారం నాడు తీర్పు ఇచ్చిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు నిర్వాసితులకు న్యాయం చేయాలని తీర్పు ఇవ్వడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. 2008 లో సింగరేణి సంస్థ కోయగూడెం ఓసి 2, ఫిట్ – 2,3 కోసం ఎటువంటి నష్టపరిహారం పునరావాసం చెల్లించకుండా గిరిజనుల సాగుభూములు 750 ఎకరాలు సేకరించిందని తెలిపారు. గిరిజనుల సాగుభూములకు నష్టపరిహారం, పునరావాసం ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు, పోరాటాలు నిర్వహించామని తెలిపారు. అధికారులు న్యాయం చేయకపోవడం వల్ల 2008లో గౌరవ హైకోర్టు ను ఆశ్రయించామని, 2012 లో నిర్వాసితులకు న్యాయం చేయాలని హైకోర్టు తీర్పు చెప్పిందని తెలిపారు. అప్పుడు సింగరేణి, రెవెన్యూ అధికారులు పునరావాసంగా నామమాత్రపు పరిహారం ఇచ్చి, భూమి నష్టపరిహారం ఇవ్వకపోవడం వల్ల మళ్ళీ 2016 సంవత్సరం లో భూమికి బదులు భూమి, నష్టపరిహారం ఇవ్వాలని డబ్ల్యు పి 12169/2016 డబ్ల్యు పి 12214/2016 హైకోర్టు ను ఆశ్రయించామని అన్నారు. ఎనిమిది సంవత్సరాల న్యాయ పోరాటం నేడు గెలిచిందని ఇప్పటికైనా సింగరేణి రెవెన్యూ అధికారులు షెడ్యూల్ 5ఏరియాలో నివసిస్తున్న ఆదివాసీ గిరిజనుల కు నష్టపరిహారం చెల్లించి, జీవనాధారం చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక వైపు న్యాయ పోరాటం మరోవైపు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వాసితుల



సమస్యలు పరిష్కరించాలని, కాలుష్యం నివారించాలని, ఓసి నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని, దారపాడు నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని పోరాటాలు నిర్వహించి విజయం సాధించామని అన్నారు. ఈ పోరాటం సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపీ మిడియం బాబూరావు, హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్ లు నిర్వాసిత గ్రామాలలో చైతన్య పాదయాత్ర నిర్వహించారని అన్నారు.

# అడవిలో నారవేప చెట్లను నరికిన దుండగులు

**–దుంగలను ఫారెస్ట్ కార్యాలయానికి తరలించిన అధికారులు**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**

జూలూరుపాడు ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అడవుల్లో కొందరు దుండగులు అటవీ సంపద ను అర్ధరాత్రుల్లో అక్రమంగా తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. దింతో విలువైన అటవీ సంపద,అతి విలువైన భారీ నారవేప వృక్షాలు రోజురోజుకి తరిగిపోతున్నాయి.గత మూడు రోజుల క్రితం పాపకొల్లు బీట్ (బి) పరిధిలోని బోడి గుట్ట అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు జట్టుగా ఏర్పడి అర్ధ రాత్రుల్లో భారీ వృక్షాలను నరికి సైజులుగా ముక్కలు చేసి తరలించేందుకు సిద్ధమయ్యారు.నారవేప దుంగలను తరలిస్తున్నారన్న సమాచారం తెలిసిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి మల్లయ్య, అటవీ సిబ్బంది తొ అటవీ ప్రాంతానికి వెళ్లారు.అది గమనించిన దుండగులు దుంగలను వదలి పారారయ్యారు.అర్ధరాత్రి కావడం, వర్షం పడటంతో అటవీ అధికారులకు దుంగలను స్వాధీనం చేసుకుని కార్యాలయానికి తరలించడానికి ఆటంకం ఏర్పడింది.దింతో ఫారెస్ట్ అధికారులు గురువారం రాత్రి 11 గంటల సమయంలో స్థానిక ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు.భారీ వృక్షాలను రంపపు మిషన్ లతో కత్తిరించి ముక్కలుగా చేసిన దుండగులను గుర్తించేందుకు అటవీ శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు.నారవేప దుంగలను ఫారెస్ట్



కార్యాలయానికి తరలించిన వారిలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి మల్లయ్య,పాపకొల్లు బీట్ (బి)అధికారి విజయలక్ష్మి,పాపకొల్లు బీట్ (ఏ)శ్రవణ్,బేతాళ్లపాడు బీట్ చింతా వెంకటేశ్వర్లు ఉన్నారు.

# ఇల్లందు యమ్.ఈ.ఓ గా బాధ్యతలు స్వీకరించిన టివిఆర్ఎన్ స్వామి

**–అభినందించిన ఎంపీడీవో దన్సింగ్.**

**ఇల్లందుటౌన్,సూర్య( మేజర్ న్యూస్).**

ఇల్లందుకు చెందిన ప్రముఖ విద్యావేత్త స్థానిక జేబీఎస్ హైస్కూల్ మెయిన్ రోడ్ హై స్కూల్ హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న టివిఆర్ఎన్ స్వామి విద్యాశాఖ అధికారిగా శుక్రవారం ఏం పీడీవో సమావేశ మందిరంలో ఎంపీడీవో దన్సింగ్ అధ్యక్షతన పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దన్సింగ్ టీవీఆర్ఎన్ స్వామీని అభినందించారు. ఇల్లందు మండలములోని సుభాష్ నగర్, మెయిన్ రోడ్ హై స్కూల్, జేబీఎస్ హైస్కూల్, జడ్పీ గర్ల్స్ హై స్కూల్, కొమరారం హై స్కూల్ 21ఫిట్ హై స్కూల్,చల్ల సముద్రం హైస్కూల్హెడ్మాస్టర్లతో కాంప్లెక్స్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలోప్రభుత్వ పాఠశాలలతో పాటు పిఎస్, యుపిఎస్, హైస్కూల్స్ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ హాజరై ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన టివిఆర్ఎన్ స్వామిని షాలువతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన స్వామి మాట్లాడుతూ పాఠశాలలో బాధ్యతగా



ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు అధ్యాపకుడు సకాలంలో పాఠశాలకు హాజరై విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని 7 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రవేటు పాఠశాలల కరస్పాండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లే బ్యాక్ టు సొసైటీ అనే నినాదం అందరూ ఆచరించాలి- ఎమ్మెల్యే జారె

**–ఆపదలో ఉన్నవారిని మానవతాదృక్పదంతో ఆదుకోవాలి**

**–మూడు నెలల జీతాన్ని ఆపదలో ఉన్న వారికి వారికి విరాళం ఇస్తున్న**



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–**

ఇటీవల భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితుల సహాయం కొరకు మూర్తజా కళాబృందం సాంస్కృతిక కళా ప్రదర్శన చేస్తూ విరాళాలు సేకరిస్తున్న సందర్భంగా ఆ బృందాన్ని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో అభినందించారు. వరద బాధితులను ఆదుకోవడానికి తన రెండు నెలల జీతం ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించానని అలాగే మరొక నెల జీతం అశ్వారావుపేట నియోజక వర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ట్రీట్మెంట్ కోసం ఉపయోగిస్తానని తెలిపారు. అలాగే ప్లే బ్యాక్ టు సొసైటీ అనే నినాదం అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఆచరించాలని ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు అనంతరం కళా ప్రదర్శనలో పాల్గొని పచ్చ జెండా ఊపి సహాయ కార్యక్రమ వాహనాన్ని ప్రారంభించారు.

# ఆహార పరిశుభ్రత, ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్)**

కాంట్రాక్టు ఉద్యోగులకు ఆహార పరిశుభ్రత, ఆరోగ్యంపై సింగరేణి ప్రధాన ఆసుపత్రి స్పెషల్ డాక్టర్ కేఎస్.విశ్వమేధి అవగాహన కల్పించారు. శుక్రవారం కొత్తగూడెం ట్రాన్సిట్ గెస్ట్హౌస్లో ఇల్లందు గెస్ట్హౌస్, సింగరేణి ప్రధాన కార్యాలయ క్యాంటిన్ నందు పనిచేసే వారికి నిర్వహించిన ఈ సంధర్భముగా జిఎం సుధాకర్ మాట్లాడుతూ సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఉద్యోగుల ఆరోగ్యం దృష్ట్యా సింగరేణి వ్యాప్తముగా గల అన్ని గెస్ట్హౌస్, క్లబ్లు మైన్ల క్యాంటీన్లలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛంధముగా గెస్ట్హౌస్, డాక్టర్ కేఎస్.విశ్వమేధి ఫుడ్ హ్యాండ్లర్స్ అందరికీ ఆహారం తయారుచేసే ప్రక్రియ నుండి వడ్డించే ప్రక్రియ వరకు తీసుకొనవలసిన జాగ్రతలు, ఎఫ్ఎస్ఎస్ఐ ప్రకారం పాటించవలసిన నియమ నిబంధనలను గురించి, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్రప్రసాద్, డివై.పిఎం కే.శివకుమార్, గెస్ట్ హౌస్ ఇంచార్జ్ ఎంసి పోస్నెట్, ఇల్లందు గెస్ట్హౌస్, ట్రాన్సిట్ గెస్ట్హౌస్, సింగరేణి ప్రధాన కార్యాలయ క్యాంటిన్ నందు పని చేసే కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాజకీయ ఒత్తిడిలకు లొంగుతున్న యాజమాన్యం

**కార్మికుల కష్టాన్ని ఫలహారంగా పంచుతారా ???**

**ప్రభుత్వాలు మరీనా యాజమాన్యంలో మార్పేదీ**

**సింగరేణి లాభాల వాటాలో వివాదం..**

**నికర లాభాలపై 33శాతం కోసం కార్మికుల డిమాండ్**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వాలు మరీనా సింగరేణి యాజమాన్యంలో మార్పు రావడం లేదని, రాజకీయ ఒత్తిడిలకు తలొగ్గడం సరైంది కాదని కరిముఖ వర్గం నుండి విమర్శలు వస్తున్నాయి. సంస్థలో పని చేస్తున్నపర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులు కష్ట పడి పని చేసి లాభాలు తీసుకు వస్తుంటే వాటిని యాజమాన్యం ఫలహారంగా పంచడం ఏమిటని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. సంస్థ కు వచ్చిన లాభాల నుండి సింగరేణి అభివృద్ధి కోసం నిధులు కేటాయించకుండా విద్యుత్ సంస్థ నుండి రావలసిన రూ35 వేల కోట్లు రాబట్టుకుంటే బాగుంటుందని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి కాలరీస్ కార్మికులకు, ఉద్యోగులకు సంస్థ 2023– 24 ఆర్థిక సంవత్సరం గడించిన లాభాల్లో 33 వాతం వాటా బోనస్ చెల్లింపు నిర్ణయం పై కార్మికసంఘాలు, కార్మికుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సింగరేణి రూ.4701కోట్లు లాభాలు ఆర్జించినట్లు సింగరేణి భవిష్యత్ అవసరాల కోసం కార్మిక సంక్షేమ చర్యలకు, సింగరేణి విస్తరణ కోసం రూ.2289కోట్లు కేటాయించి, కార్మికులకు లాభాల బోనస్ గా రూ మిగిలిన రూ. 2412కోట్లపై 33శాతం చెల్లించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. రూ.2412 కోట్ల లాభాల్లో గత ఆర్థిక సంవత్సరం కంటే ఒకశాతం అదనంగా 33శాతం కార్మికుల వాటాగా రూ.796కోట్లు చెల్లిస్తున్నట్లు ప్రకటించారు. అయితే గత 26 ఏళ్లుగా సింగరేణి గడించిన నికర లాభాల మొత్తంపై కార్మికులకు వాటా చెల్లించడం జరిగింది. 2022–23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి రూ.2.222 కోట్ల నికర లాభాలు గడించగా 32వాతం బోనస్ రూ.711కోట్లు కార్మికులకు చెల్లించారు. కాగా 2023–24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి నికర లాభాలు రూ.4701కోట్లు కాగా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం రూ.2289కోట్లు సంస్థ భవిష్యత్ అవసరాల పేరిట మినహాయించి రూ. 2412కోట్ల లాబాలపైనే రూ.796కోట్లు చెల్లింపులకు పూనుకోవడంతో కార్మికులు, సింగరేణి భవిష్యత్ అవసరాల కోసం కార్మిక సంక్షేమ చర్యలకు, సింగరేణి విస్తరణ కోసం రూ.2289కోట్లు కేటాయించి, కార్మికులకు లాభాల బోనస్ గా రూ మిగిలిన రూ. 2412 కోట్లపై 33 శాతం చెల్లించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డి, డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. రూ.2412 కోట్ల లాభాల్లో గత ఆర్థిక సంవత్సరం కంటే ఒకశాతం అదనంగా 33శాతం కార్మికుల వాటాగా రూ.796కోట్లు చెల్లిస్తున్నట్లు ప్రకటించారు. అయితే గత 26 ఏళ్లుగా సింగరేణి గడించిన నికర లాభాల మొత్తంపై కార్మికులకు వాటా చెల్లించడం జరిగింది. 2022–23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి రూ.2.222 కోట్ల నికర లాభాలు గడించగా 32వాతం బోనస్ రూ.711కోట్లు కార్మికులకు చెల్లించారు. కాగా 2023–24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి నికర లాభాలు రూ.4701కోట్లు కాగా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం రూ.2289కోట్లు సంస్థ భవిష్యత్ అవసరాల పేరిట మినహాయించి రూ.2412కోట్ల లాభాలపైనే రూ.796కోట్లు చెల్లింపులకు పూనుకోవడంతో కార్మికులు ఉద్యోగుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. 1998–99ఆర్థిక సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రారంభించిన సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా చెల్లింపు విధానం గత 26 ఏళ్లుగా నిరాటంకంగా అమలు జరుగుతుంది. అయితే ప్రతి ఏటా సింగరేణి గడించిన మొత్తం లాభాలను పరిగణలోకి తీసుకుని ప్రకటితశాతం సొమ్మును కార్మికులకు పంపిణీ చేసే వారు. కాగా 2023 – 24 ఆర్థిక సంవత్సరం లాభాల్లో రూ.4701 కోట్ల లాభాలపై కాకుండ రూ.2412 కోట్లపైనే 33శాతం చెల్లింపు కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్న విమర్శలు పెల్లుబికుతున్నాయి. కోల్బెల్టు ప్రాంతాల్లోని బొగ్గుగనుల ఏరియాల్లో బీఆర్ఎస్ అనుబంధ తెలంగాణా బొగ్గుగని కార్మికసంఘం, సీఐటీయూ తదితర సంఘాలు నికర లాభాలు రూ.4701కోట్లపై 33శాతంగా (అంటే రూ.1551కోట్లు) చెల్లించాలని కోరుతున్నాయి. చెల్లించాలని పట్టుపడుతున్నాయి. ఈ పరిణామం సింగరేణిలో తీవ్ర చర్చనీయాంశమైంది. రూ.4701కోట్ల నికర లాభాల్లో కోతలు విధించడం ద్వారా తక్కువ లాభాలు చూపి 33శాతం బోనస్ ప్రకటించినప్పటికీ వాస్తవంగా కార్మికులకు 17శాతం వరకు లాభాల బోనస్ చెల్లిస్తున్నట్లు కార్మికులు పేర్కొంటున్నారు. అయితే తొలిసారి కాంట్రాక్టు కార్మికులకు సైతం రూ.5వేల చొప్పున లాభాల్లో బోనస్ చెల్లింపు నిర్ణయం ఆ కుటుంబాల్లో సంతోషాన్ని నింపింది. కాగా రెగ్యూలర్ కార్మికులు, ఉద్యోగులు మాత్రం సింగరేణి గడించిన మొత్తం రూ.4701కోట్ల లాభాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా 33శాతం చెల్లిస్తే ఒక్కొ కార్మికునికి రూ.3 నుంచి రూ.4లక్షలు ఆర్థిక ప్రయోజనం కలిగేదని విపక్ష కార్మికసంఘాలు పేర్కొంటున్నాయి. నిజానికి గత శాసనసభ ఎన్నికల్లో కోల్బెల్టు ప్రాంతాల్లో సింగరేణి కార్మికులు కాంగ్రెస్కు జై కొట్టారు.. 9శాసన సభ స్థానాల్లో కాంగ్రెస్ను గెలిపించడంతో 2023– 24 ఆర్థిక సంవత్సరం లాభాల వాటా 35శాతం ప్రకటిస్తారని ఆశించారు. కానీ వారి ఆశలు నెరవేరక పోగా నికరలాభాల్లో కోతలు విధించి 33శాతం చెల్లిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ కార్మికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన ఎంపీడీఓ.



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–** తెలంగాణ ఉద్యమానికి ఆది గురువు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 105 వ జయంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జయంతి వేడుకలను ఎంపీడీవో రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రవీందర్ రెడ్డి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ బోలాతనానికి నిలువటద్ధం అయిన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం తెలంగాణ పక్షామే వహించారన్నారు. ఈ క్రమంలోనే ఆయన తుది శ్వాస వరకు తెలంగాణ కోసమే కృషి చేశారని తెలిపారు. తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో ఉద్యమ స్ఫూర్తితో నడిచి ఆయన ఆశయసాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల పంచాయతీ అధికారి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## అలింకో క్యాంపును పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి

### మండల విద్యాశాఖ అధికారి మహంకాళి సత్యనారాయణ



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** అలింకో క్యాంపును ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి మహంకాళి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 26, 27,వ తేదీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, (తెలంగాణ స్కూల్) ఆనందకని కొత్తగూడెం నందు జరుగు అలింకో నిర్ధారణ క్యాంపును 18 సంవత్సరాల లోపు ఉన్న ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలందరూ పాల్గొని ఉచితంగా పరికరాలు, ఉపకారణాలు, పొందే విధంగా ఈ అలింకో నిర్ధారణ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ ఎస్ సుభాకర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఎండి వాజీదు, మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ ప్రవీణ్, పాల్గొన్నారు.

# ఓట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులుకు కనీస వేతనం రూ 26వేల ఇవ్వాలి

### సిఐటియు పట్టణ కన్వీనర్ బాల నర్సారెడ్డి



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ 26 వేలు చెల్లించాలని సిఐటి పట్టణ కన్వీనర్ ఎంపీ నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం నిర్వహించిన భద్రాచలం గ్రామపంచాయతీ కార్మికులు జనరల్ బాడీ సమావేశం నాకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈనెల సెప్టెంబర్ 28న జరిగే కలెక్టరేట్ ఎదు ట నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన కార్మికులందరికీ పిఎఫ్, ఈ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని, అర్హులైన కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, మహిళా కార్మికుల రెస్ట్ రూమ్లు ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు ను రద్దు చేయాలని , తదితర డిమాండ్లతో కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు అజయ్ కుమార్, రాయల రాములు, కాపుల రవి, శ్రీను, రాయ ల సాయి, చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో శుక్రవారం మిస్సింగ్ కేసు నమోదైంది. స్తానిక ఎస్ ఐ రతీష్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన కడియాల రాజు(50) తండ్రి పేరు వెంకటేశ్వర్లు మర్కోడులో క్షౌర వృత్తి చేసుకుంటూ జీవనం సాగించే వాడు. ఈ నెల24 వ తారీకు ఉదయం 10 గంటలకు షాప్ కి వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుండి వెళ్ళాడు. ఉదయం 11 గంటల నుండి ఫోన్ స్విచ్ ఆఫ్ కావడం నేటి వరకూ ఆచూకీ తెలియక పోవడంతో భార్య కడియాల లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నూతన ఎంఈఓ శాంతా రావుకు ఘనంగా సత్కారం



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మర్కోడు కాంప్లెక్స్ సమావేశం శు క్రవారం ఎంపిపిఎస్ లొద్దిగూడెం పాఠశాలలో జరిగింది. ఈ సమావేశానికి ఆళ్లపల్లి మండల నూతన ఎఫ్ఏసి ఎంఈఓ గా నియమితులైన ఎంఎన్ఓ కొమరం శాంతా రావు హాజరయ్యారు. మర్కోడు కాంప్లెక్స్ హెచ్ఎం .బాబు లాల్ ,ఎల్ఎఫ్ఎల్ హెచ్.యం.రామకృష్ణ,రాందాస్, కాంప్లెక్స్ సెక్రటరీ హరినాథ్, ప్రకృతి ప్రేమికులు షేక్.మహమూద్ పాషా ఆధ్వర్యంలో ఎంఈఓ శాంతా రావు ను ఘనంగా సత్కారించారు. ఈ సంధర్భంగా ఎంఈఓ శాంతా రావు మాట్లాడుతూ మర్కోడు కాంప్లెక్స్ సమావేశాలు ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా జరగడం అభినందించాల్సిన విషయమన్నారు. పాఠశాలల్లో ఎఫ్ ఆర్ ఎస్, ఎండిఎం,ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఎంఈఓగా తన మొదటి సమావేశంలో ఘనంగా సన్మానించడం ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగు, భోజ్య, శంకర్, సమ్మక్క, నరేష్, సత్యనారాయణ, మోహన్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత




**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్)–** అక్రమంగా తరలిస్తున్న అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని కరకగూడెం పోలీసులు పట్టుకున్నారు మండలం లోని పలు గ్రామాలలో రేషన్ లబ్ధిదారుల నుండి ఉన్నటువంటి బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా కరకగూడెం పోలీస్ వారు పట్టుకున్నారు . సుమారు 5 క్వింటాలు ఉండవచ్చని అక్రమ రేషన్ తరలింపుకు పాల్పడినటువంటి వ్యక్తిపై కేసు నమోదు చేసి ఆటో సీజ్ చేసినట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ విచారణ అధికారిగా తిరుపతిరావు ఎంపిక

### రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా అవార్డు



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బోయినపల్లి తిరుపతి రావు రాష్ట్రస్థాయి ఉత్తమ విచారణ అధికారిగా ఎంపికయ్యారు.రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతుల మీదుగా తిరుపతిరావు అవార్డు ను అందుకున్నారు. విధి నిర్వహణలో భాగంగా మండలంలో జరిగిన నేర సంఘటనల విచారణలో ఉత్తమ ప్రతిభ కనబరచినందుకు ఈ అవార్డు కు ఎంపిక చేసారు.తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన 5 గురు ఉత్తమ విచారణ అధికారుల్లో ఏఎస్ఐ తిరుపతిరావు ఒకరిగా ఉన్నారు.అవార్డు కు ఎంపికైనందుకు ఎఎస్సై తిరుపతిరావు కు పలువురు రాజకీయ నాయకులు, మండల ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుటం మనందరి బాధ్యత

### కస్తూరిబా గాంధీ పాఠశాలలో స్వచ్ఛత సేవ కార్యక్రమం..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మానవాళి మనుగడ కోసం పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత అని యూత్ డెవలప్మెంట్ పీపుల్స్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ నాగేంద్ర సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో శుక్రవారం ఐటి సి బంగారు భవిష్యత్తు వారి సహకారంతో యూత్ డెవలప్మెంట్ పీపుల్స్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షిత, ప్లాస్టిక్ నిర్మూలన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించి గ్రామంలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత కోసం పనిచేస్తూ అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు క్లీన్ అండ్ గ్రీన్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, చుట్టుపక్కల బంధువులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వాడవద్దని వారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సభ్యులు నాగరాజు, నరేష్,





సత్యనారాయణ, వైవి లాలయ్య, పాఠశాల ప్రత్యేక అధికారి శారద, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ అసోసియేషన్ కు సమ్మె నోటీస్ ఇచ్చిన డ్రైవర్లు– ఐఎఫ్టియు



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్).–** ఏడు సంవత్సరాలుగా జీతాలు పెరగని సందర్భంగా ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శుక్రవారం టిప్పర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులైన ఆదిత్య నరసింహారావు,వెంకటేష్ కు సమ్మె నోటీస్ ఇచ్చినట్లు ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలితెలిపారు. ఈ సందర్భంగా షేక్ యాకుబు షావలి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా జీతాలు పెరగకపోవడంతో టిప్పర్ డ్రైవర్లు, ఓనర్లు టిప్పర్లను నడవకుండానిరవధిక సమ్మెకు దిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. కేఓసి నుండి బొగ్గు టిప్పర్ల ద్వారా ఇల్లందు,నవభారత్, బిపిఎల్ తదితర ఫ్యాక్టరీలకు టిప్పర్ల ద్వారా బొగ్గు ట్రాన్స్పోర్ట్ చేస్తున్నా డ్రైవర్ల వేతనాలు పెంచాలని పలుమార్లు డిమాండ్ నోటీస్ ఇచ్చి విజ్ఞప్తి చేసినప్పటికీ జీతాలు పెంచకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పలుమార్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులకు వివరించడంతో ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ తో టిప్పర్ అసోసియేషన్ తో చర్చలు జరుగుతున్నాయని కొంత సమయం ఇవ్వాలని కోర డంతో అసోసియేషన్ కోరిక మేరకు వాయిదా వేస్తూ వచ్చారని , తిరిగి ట్రాన్స్పోర్ట్ నడుస్తుండడంతో తప్పనిసరి పరిస్థితులలో సమ్మె నోటీస్ ఇవ్వవలసి వచ్చిందని తెలియజేశారు. ఇప్పటికైనా టిప్పర్ అసోసియేషన్ వారు సమ్మెను నివారించేందుకు యూనియన్ తో చర్చలు జరిపి వేతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల అక్టోబర్ 11 వ తారీకు, తర్వాత ఏ క్షణానైనా సమ్మెలోకి వెళ్తామని సమ్మె వల్ల తలెత్తే పరిణామాలకు టిప్పర్ యాజమాన్యలే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఇఫ్టు ఇల్లందు ఏరియా కోశాధికారి శేషయ్య, మోటార్ వర్కర్స్ యూనియన్ టేకులపల్లి బ్రాంచ్ కార్యదర్శి గుగులోత్ మధార్, జాటోత్ రవీందర్, ఏ భాస్కర్ భూక్యా రామకోటి, నరసింహారావు, దేవేందర్,జి వెంకట్,ఏ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కన్వినెన్స్ డ్రైవర్లకు ప్రకటించిన లాభాల బోనస్ 5వేలను ఖాతాలలో వేయాలి : అబ్దుల్ నబీ




**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్).–** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు రూ 5వేలు లాభాల బోనస్ ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారని అందుకు సీఐటీయూ తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామని, ప్రకటించిన ఐదువేల బోనసును నేరుగా కాంట్రాక్టు కార్మికుల వేతన ఖాతాలలో వేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ లో ప్రత్యక్షంగా పరోక్షంగా పని చేసే కాంట్రాక్టు కార్మికులందరికీ బోనస్ ఇవ్వాలని, ఏజెన్సీ లతో సంబంధం లేకుండా సమస్త సింగరేణి కంట్రాక్టర్లందరికి బోనస్ ఇవ్వాలని నబి డిమాండ్ చేశారు. ఈ విషయమై సింగరేణి వ్యాప్తంగా యాజమాన్యానికి, అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి సీఐటీయూ గా విజ్ఞప్తులు చేశామని ఆయన తెలిపారు.

## అర్హత ఉన్న ప్రతివారికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్

### ప్రజా పాలనలో సంక్షేమం అందరికీ సమానంగా ఉండాలి

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )–** అర్హత ఉన్న ప్రతివారికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేసారు.శుక్రవారం సిపిఎం శాఖ (బస్తీల) మహాసభలను ఆఫీస్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ను సీపీఎం సీనియర్ నాయకులు ఎమ్మెస్ ప్రకాష్ ఆవిష్కరించారు. అమరవీరుల చిత్రపటాలకి కిహెచ్ ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శాఖ మహాసభలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ ప్రతీ పెద కుటుంబానికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, స్థలం ఉన్నవారికి ఐదు లక్షలు రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన 10 నెలలు గడుస్తున్నపటికి ఒక్కరికీ కూడా పెద్దవాళ్ళకి ఇండ్లు నిర్మించి ఇవ్వలేదని విమర్శించారు. పెదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని తల దాచుకుటుంటే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ, గుడిసెలు కూల్చేసి, అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెడుతున్నారు. ఇప్పటికీ పేదలు కోర్టులో చుట్టూ తిరుగుతూ కాళ్ళు అరిగేలా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకులు పంపిణీ కూడా అంతంత మాత్రమే



చేస్తున్నారన్నారు , పింఛన్లు కూడా ఇవ్వకుండా నెలల తరబడి కాలయాపన చేస్తూ సక్రమంగా ఇవ్వకుండా కాలం నడిపిస్తున్నారని వారు అన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం అని ఆ ఒక్కటి చెప్పి, మిగతా సంక్షేమ పథకాలలో పేదలను మాత్రం అనక ఇబ్బందులు గురిచేస్తున్న తీరు పై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో సీపీఎం పార్టీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలంటే పోరాటాలు అనివార్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, పట్టణ కమిటీ సభ్యులు డి.వీరన్న, నందిపాటీ రమేష్, కొత్తపల్లి రమేష్ బాబు, మన్నెం జవహర్ రెడ్డి,గడల నరసింహారావు, అన్నవరపు ఇందిరా, పద్మ, రజిత, సలీం, రసూల్ బి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులోగౌడ గీత కార్మికుల రక్షణకు ప్రభుత్వ శిక్షణ శిబిరం విజయవంతం

### జిల్లా వెల్ఫేర్ అధికారిని ఇందిర



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గౌడ గీత పనివారుల కోసం గీత కార్మికుల రక్షణకై కాటమయ్య కిట్ల శిక్షణ అవగాహన శిబిరాన్ని శుక్రవారం స్థానిక మాటిస్సోరి స్కూలు ఎదుట గల తాటి చెట్ల వద్ద జిల్లా వెనుకబడుల తరగతుల అభివృద్ధి అధికిరీని ఇందిర ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరానికి గౌడ గీత కార్మికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ గీత కార్మికులు వృత్తిరీత్యా చెట్లను ఎక్కే సమయంలో గుండెపోటు, ఫిడ్స్,లేదా కాలు స్లీప్ అయిన సందర్భంలో అపాయము జరగకుండా ఈ సేఫ్టీ కిట్ ధరించడంతొ కాపాడబడతామని ఆమె అన్నారు. ఈ సేఫ్టీ కిట్ 3,500 కేజీల బరువును ఆపగలదని ఆమె తెలిపారు. గౌడ గీత కార్మికులకు రూ 14 వేల విలువ గల ఈ సేఫ్టీ కిట్టు ను ఉచితంగా ఇచ్చేందుకు ముందుగా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించామని ఆమె అన్నారు. ఈ సేఫ్టీ బెల్ట్ వారిని కాపాడుతుందని, గీత కార్మికుల రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాటమయ్య కిట్ల విషయంలో అవగాహన శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, గీత కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఈ సందర్భంగా వారు కోరారు. గౌడ గీత కార్మికుల కు మరింత శిక్షణ అవగాహన ఏర్పరిచేందుకు సేఫ్టీ కిట్ల ను ఉచితంగా పంపిణీ చేసేందుకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు త్వరలోనే ఇల్లందుకు రానున్నారని ఆమె పేర్కొన్నారు. గుర్తింపు పొందిన గౌడ గీత కార్మికుల సొసైటీ జిల్లా అధ్యక్షులు బంధం నాగయ్య ఇటీవల ఈ సొసైటీని రెన్యువల్ చేయించారని దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఇల్లందులో సైతం ఈ కార్యక్రమం నిర్వహించాలని పేర్కొనడంతో ఈ కార్యక్రమం జరిగిందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారులు విజయలక్ష్మి ,ఎక్సైజ్ ఎస్ఐ అచ్చరావు, బిసి వెల్ఫేర్ సిబ్బంది రవి,మనసా, లక్ష్మణరావు, గౌడ సంఘ సొసైటీ డైరెక్టర్లు ఉమ్మగని హరీష్, బజార్ అంజయ్య, వచ్చ కృష్ణ, లోకేష్ బాబు రాము, బి సత్యనారాయణ, శ్రీనివాస్, గీత కార్మికులు పాల్గొన్నారు.



# గ్లోబల్‌సిటీ హైదరాబాద్‌కు పెట్టుబడులతో తరలిరండి








**అమెరికన్ కంపెనీలతో కలిసి తెలంగాణ వ్యాపార బంధాలు మరింత బలోపేతం**

**వినూత్న ఆవిష్కరణలు, నిలకడతో కూడిన అభివృద్ధికి బాటలు వేద్దాం**

**హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో మరిన్ని అవకాశాలు**

**మైన్ ఎక్స్‌పో ఇంటర్నేషనల్ సదస్సులో రాష్ట్ర డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పునరుత్పాదక విద్యుత్, వస్తు ఉత్పత్తిలో ఎంతో ముందు చూపుతో పురోగమిస్తున్న తెలంగాణ రాష్ట్రం అమెరికన్ కంపెనీల భాగస్వామ్యాన్ని సహకారాన్ని కోరుతోందని, గ్లోబల్ సిటీ హైదరాబాద్ కు పెట్టుబడులతో తరలిరావాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అమెరికన్ కంపెనీలకు పిలుపునిచ్చారు. అమెరికాలోని లాస్ వెగాస్ లో జరుగుతున్న మైన్ ఎక్స్ పో 2024 అంతర్జాతీయ సదస్సులో ఆయన ప్రపంచ వ్యాప్త వ్యాపార దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, ప్రముఖ అమెరికన్ కంపెనీల ప్రతినిధుల సమావేశాలలో ఆయన మాట్లాడారు. భారతదేశ ఆర్థిక పురోగతిలో అమెరికన్ కంపెనీలు కీలక పాత్ర పోషించాయని, ముఖ్యంగా తెలంగాణలో దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఫేస్ బుక్, ఆపిల్ సంస్థలు హైదరాబాద్‌ను తమ స్వస్థలంగా భావిస్తూ.. వ్యాపారాలు నిర్వహిస్తున్నాయని తద్వారా హైదరాబాద్ గ్లోబల్ ఐటీ కేంద్రంగా, ఇన్నోవేషన్ హబ్ గా రూపుదిద్దుకున్నదని తెలిపారు. రాష్ట్రప్రభుత్వ వ్యాపార అనుకూల విధానాలు, నైపుణ్యం గల మానవ వనరులు, చక్కని మౌలిక సదుపాయాలు గల హైదరాబాద్ సిటీ పెట్టుబడులకు స్వర్గధామం కానున్నదని కనుక అమెరికన్ కంపెనీల వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొంటూ పెట్టుబడులతో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రత్యేకతను వివరిస్తూ ఈ మహానగరం టెక్నాలజీ హబ్ గానే కాకుండా ఫార్మాసిటీ రంగంలో గ్లోబల్‌లీడర్‌గా ఉంటుందన్నారు. కరోనా విపత్కర సమయంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, అరబిందో ఫార్మా, బైలాజికల్–ఇ, భారత్ బయోటెక్ వంటి కంపెనీల ఆవిష్కరణలతో “వ్యాక్సిన్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్”గా, ఈ నగరం ప్రపంచ ఖ్యాతి గడిచిందన్నారు. ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీని వృద్ధి చేయడానికి, నిలకడగల అభివృద్ధికి దోహదం చేసే సొల్యూషన్స్ కు ఎక్కువ అవకాశాలున్నాయన్నారు. హైదరాబాద్ లో నైపుణ్యత గల మానవ వనరులకు కొదవలేదని, పర్యావరణహిత పునరుత్పాదక ఎనర్జీ మరియు గ్రీన్ టెక్నాలజీలకు, సంబంధిత పరిశ్రమలకు అవకాశం మెండుగా ఉంటుందన్నారు. ఈ కంపెనీ రూపొందించిన అత్యాధునిక బొగ్గు, ఓవర్ బర్డెన్ రవాణా బెల్టులను, వాటి పనితీరును పరిశీలించారు. సౌత్ ఆఫ్రికా, స్విజర్లాండ్, గ్యాటిమల వంటి దేశాలలో తమ కంపెనీ బెల్టులతో జరుగుతున్న రవాణా ప్రక్రియను స్టాల్ నిర్వాహకులు వివరించారు. ఈ సమావేశంలో ఇంధనశాఖ కార్యదర్శి రోనాల్డ్‌రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్, స్పెషల్ సెక్రెటరీ కృష్ణభాస్కర్ ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అడవిలో నారవేప చెట్లను నరికిన దుండగులు

**దుంగలను ఫారెస్ట్ కార్యాలయానికి తరలించిన అధికారులు**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – జూలూరుపాడు ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అడవుల్లో కొందరు దుండగులు అటవీ సంపద ను అర్ధరాత్రుల్లో అక్రమంగా తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. దింతో విలువైన అటవీ సంపద,అతి విలువైన భారీ నారవేప వృక్షాలు రోజురోజుకి తరిగిపోతున్నాయి.గత మూడు రోజుల క్రితం పాపకొల్లు బీట్ (బి) పరిధిలోని బోడి గుట్ట అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు జట్టుగా ఏర్పడి అర్థ రాత్రుల్లో భారీ వృక్షాలను నరికి సైజులుగా ముక్కలు చేసి తరలించేందుకు సిద్ధమయ్యారు.నారవేప దుంగలను తరలిస్తున్నారన్న సమాచారం తెలిసిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి మల్లయ్య, అటవీ సిబ్బంది తొ అటవీ ప్రాంతానికి వెళ్లారు.అది గమనించిన దుండగులు దుంగలను వదలి పారారయ్యారు.అర్ధరాత్రి కావడం, వర్షం పడటంతో అటవీ అధికారులకు దుంగలను స్వాధీనం చేసుకుని కార్యాలయానికి తరలించడానికి ఆటంకం ఏర్పడింది.దింతో ఫారెస్ట్ అధికారులు గురువారం రాత్రి 11 గంటల సమయంలో స్థానిక ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు.భారీ వృక్షాలను రంపపు మిషన్ లతో కత్తిరించి ముక్కలుగా చేసిన దుండగులను గుర్తించేందుకు అటవీ శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు.నారవేప దుంగలను ఫారెస్ట్ కార్యాలయానికి తరలించిన వారిలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి మల్లయ్య,పాపకొల్లు బీట్ (బి)అధికారి విజయలక్ష్మి,పాపకొల్లు బీట్ (ఏ)శ్రవణ్,బేతాళ్లపాడు బీట్ చింతా వెంకటేశ్వర్లు ఉన్నారు.

# పెండింగ్ వేతనం వెంటనే చెల్లించాలి

**సోలార్ పవర్ ప్లాంట్ ఎదుట సెక్యూరిటీ గార్డుల ధర్నా.**



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**– పెండింగ్ వేతనం చెల్లించాలని శుక్రవారం స్థానిక సోలార్ పవర్ ప్లాంట్ ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సీఐటీయూ జిల్లా నేత తాళ్లూరి కృష్ణ మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా 35 మంది జెకె 5 ఓసి నిర్వాసితులను సోలార్ పవర్ ప్లాంట్ లో సెక్యూరిటీ కోసం ప్రైవేటు సెక్యూరిటీ గార్డులుగా నియమించి ఈ నెల మూడో తారీఖున తొలంచారని, గత నెల వేతనం ఇస్తామని నేటికీ ఇవ్వలేదని, పనినుండి తొలంగించి నేటికీ బకాయి వేతనం చెల్లించక పోవడం దుర్మార్గమని,అంతే గాక వీరు చేసిన పనిని టెక్నీషియన్, గ్రాస్ కట్టింగ్ వారితో చేయించడం సరికాదని వీరి వేతనం ఇచ్చేవరకు నిరవధిక నిరసన ధర్నా కొనసాగుతుందని ఆయన అన్నారు. తప్పని సరి పరిస్థితులలో ధర్నా కు పూనుకున్నారని వారి సమస్య పరిష్కారం అయ్యే వరకు ధర్నా కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, సతీష్, శివలల్, మనోజ్, కళ్యాణ్, చెన్నయ్య, ప్రసాద్, బాలు, వెంకటేశ్వర్లు, కుమార్, వీరేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# హెడ్డాఫీస్‌లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)** – సింగరేణి ప్రధాన కార్యాలయంలోని హెచ్‌ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం జీఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి పి.సామ్యూల్ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డైరక్టర్ (పి అండ్ పి అండ్ పా) జి.వేంకటేశ్వరరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై బాపూజీ చిత్ర పటానికి ఘనంగా పూలమాలతో, పూలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డైరక్టర్ ‘పా’ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తెలంగాణ తొలి, మలి తరం ఉద్యమ నేత, స్వాతంత్ర సమరయోధుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను ఇక్కడ ఇంత ఘనముగా జరుపుకోవటం చాలా సంతోషముగా ఉందన్నారు. కార్పొరేట్‌లో మాత్రమే కాకుండా సింగరేణి వ్యాప్తముగా కూడా ఈ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు. పాత తరం నాయకులు స్వాతంత్రం కోసం వారు ఏ విధంగా పోరాటప్రతిమలు చూపించారో ఈ తరం వారికి తెలియాలనే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. బాపూజీ ఎక్కడో మారుమూల పల్లెలో జన్మించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆ రోజుల్లో బీజం నాటి ముందుకు తీసుకెళ్లి ఆ స్ఫూర్తిని ముందు తరానికి తీసుకు వెళ్లారని దానితోనే మనం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధించామని తెలిపారు. ఆ మహానుభావుల స్ఫూర్తితో మనం సాధించుకున్న తెలంగాణ ను అభివృద్ధి తెలంగాణ, సమగ్ర తెలంగాణ, బంగారు తెలంగాణ గా మార్చుకోవాలని తెలిపారు. ఆయన సేవలకు గుర్తుగా తెలంగాణ రాష్ట్రం లో ఏర్పాటు చేసిన ఉద్యానవన విశ్వ విద్యాలయంకి కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిధ్యాలయంగా పేరు పెట్టారని తెలుపుతూ దేశానికి, రాష్ట్రానికి, ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పీతాంబరరావు, కార్పొరేట్ సిఎంఓఏఐ అధ్యక్షుడు ఎం.విజయభాస్కర్ రెడ్డి, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.